ANN తెలుగు

Follow: @ANNTELUGU

19-08-2025

# మహా పత్రిక

మంగళవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 256 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM





## అమెజాన్‌లో ఉద్యోగాల జాతర

### 1.5 లక్షల మందికి ఛాన్స్


పండగ సీజన్ కోసం అమెజాన్ భారీ నియామకాలు

హైదరాబాద్ సహా 400 నగరాల్లో అవకాశాలు

**హైదరాబాద్, మహా:** ప్రముఖ ఈకామర్స్ సంస్థ అమెజాన్ ఇండియా, రాబోయే పండగ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని దేశవ్యాప్తంగా భారీగా తాత్కాలిక ఉద్యోగాలను సృష్టించింది. పెరిగిన డిమాండ్‌ను తట్టుకోవడానికి ఏకంగా 1.5 లక్షలకు పైగా సీజనల్ ఉద్యోగ అవకాశాలను కల్పించినట్లు సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ నిర్ణయం పండగ సమయంలో ఉపాధి కోసం ఎదురుచూస్తున్న వేలాది మందికి శుభవార్తగా నిలిచింది. దేశంలోని 400 నగరాల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈ ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు కంపెనీ తెలిపింది. హైదరాబాద్, బెంగళూరు, ముంబై, ఢిల్లీ, పూణె, లక్నో, కొచ్చి వంటి ప్రధాన నగరాలు ఈ జాబితాలో ఉన్నాయి. ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్లు, సార్టింగ్ కేంద్రాలు, లాస్ట్‌మైల్ డెలివరీ స్టేషన్లలో ఈ నియామకాలు చేపట్టనున్నారు. ఈ అవకాశాలలో వేలాది మంది మహిళలతో పాటు 2,000 మందికి పైగా దివ్యాంగులకు కూడా ప్రాధాన్యత ఇచ్చినట్లు అమెజాన్ పేర్కొంది. ఇప్పటికే చాలా మంది కొత్త సిబ్బంది విధుల్లో చేరినట్లు స్పష్టం చేసింది. ఈ విషయంపై అమెజాన్ ఆపరేషన్స్ వైస్ ప్రెసిడెంట్ అభినవ్ సింగ్ మాట్లాడుతూ, "పండగ సీజన్ ముగిసిన తర్వాత కూడా చాలా మంది మాతో తమ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. ప్రతి ఏటా ఎంతోమంది తిరిగి మాతో పనిచేయడానికి వస్తుండటం సంతోషంగా ఉంది. మా ఉద్యోగుల భద్రత, శ్రేయస్సుకు మేము అత్యంత ప్రాధాన్యత ఇస్తాం" అని వివరించారు.

**టాప్ న్యూస్**

ఇండియా కూటమి
### భారీ స్కెచ్
- ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా తిరుచ్చి శివ



07

సబితా ఇంద్రారెడ్డికి
### బిగ్ షాక్
- సీబీఐ అప్పీల్‌తో హైకోర్టు నోటీసులు



03

సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌పై
### అభిశంసన
- అభిశంసన తీర్మానం పెట్టేందుకు ఇండియా కూటమి ప్లాన్



02


SRI GOLD
TRUSTED GOLD BUYERS


**బంగారం ధరలు**

| | |
|---|---|
| 24 క్యారెట్ | 1,01,180 |
| 22 క్యారెట్ | 92,750 |
| సిల్వర్ (కేజీ) | 1,16,200 |



# ఆదిలాబాద్ అల్లకల్లోలం

## జలదిగ్బంధంలో ఆదిలాబాద్ జిల్లా

ఐదురోజులుగా ముంచెత్తుతున్న వర్షాలు.. జలగండంపై జనం భయం

ఆదిలాబాద్ టౌన్ సహా ముంపులో ఉమ్మడి జిల్లా

తెగిన రోడ్లు.. రాకపోకలకు అంతరాయం

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వరద పరిస్థితులపై మంత్రి జూపల్లి సమీక్ష

**ఆదిలాబాద్, మహా:** ఐదురోజులుగా ముంచెత్తిన వానలతో ఆదిలాబాద్ అల్లకల్లోలంగా మారింది. ఆదిలాబాద్ జిల్లా జలదిగ్బంధంలో కూరుకుపోయింది. ఎటు చూసినా నీరే.. మిగిలింది కన్నీరే. భారీ వర్షాలకు గ్రామాలు, పట్టణాలు ఎక్కడ చూసినా నీళ్లే. వాగులు నదులుగా.. ఊర్లు చెరువుల్లా మారిపోయాయి. చెరువులు, ప్రాజెక్టులు నిండు కుండల్లా మారిపోయాయి. అనూహ్యంగా వస్తున్న వరద నీటిని దిగువకు వదులుతుండగా, పంట పొలాలు కూడా మునిగిపోయాయి.

మిగతా 2లో



### గేట్లు ఎత్తారు

నిర్మల్ జిల్లా భైంసా గడ్డెన్న వాగు ప్రాజెక్ట్ వరద నీటితో ముంపు ప్రభావం మొదలైంది. ప్రాజెక్టులోకి 10 వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో కొనసాగుతోంది. ఈ క్రమంలో అధికార యంత్రాంగం ప్రాజెక్టుకు సంబంధించిన మూడు గేట్లను ఎత్తివేసి సుద్ధ వాగులోకి 13 వేల క్యూసెక్కుల నీటిని వదిలుతున్నారు. ఈ క్రమంలో సుద్ధ వాగు పొంగి పొర్లుతూ ఉధృతితో ప్రవహిస్తోంది. భాగంగానే గడ్డెన్న వాగు ప్రాజెక్ట్ వరద నీరు సుద్ద వాగు బైపాస్ రోడ్డు వంతెనను ముంచెత్తింది. ప్రాజెక్టు వరద నీరు బైపాస్ రోడ్డు వంతెన మీదుగా ప్రమాదకరంగా ప్రవహిస్తోంది . బైపాస్ రోడ్డు సైతం వరద నీటిలో కోతకు గురయ్యింది. నిర్మల్ జిల్లా కడెం ప్రాజెక్టులోకి రికార్డు స్థాయిలో వరదనీరు చేరుతోంది. ప్రాజెక్టు ఆరు గేట్లను ఎత్తి దిగువకు నీటిని వదిలారు అధికారులు. ఇన్ ఫ్లో10,294 క్యూసెక్కులు ఉండగా అవుట్ ఫ్లో 33,930 క్యూసేక్కులుగా ఉంది. ప్రస్తుతం నీటిమట్టం 694.900 అడుగుల వద్దకు చేరుకుంది. ప్రాజెక్టు గరిష్ఠ నీటిమట్టం 700 అడుగులు. ప్రస్తుతం నీటినిల్వ సామర్థ్యం 3.5 టీఎంసీలు. పూర్తి నీటినిల్వ సామర్థ్యం 4.6 టీఎంసీలు.



నేడు జిల్లాలో మంత్రి
### జూపల్లి పర్యటన

వరద ప్రభావిత ప్రాంతాల పరిశీలన

అధికారులతో వర్షాలపై సమీక్ష

**ఆదిలాబాద్ మహా:** తెలంగాణ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, ఎక్సైజ్ శాఖ , ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు నేడు జిల్లాలో పర్యటించనున్నారు. మంగళ, బుధవారాల్లో నిర్మల్ , ఆదిలాబాద్ , ఆసిఫాబాద్ జిల్లాలను

మిగతా 2లో

## బీసీ రిజర్వేషన్లకు మోదీ, కిషన్ రెడ్డే అడ్డు

తెలంగాణలోనూ ఓట్ల చోరీకి కుట్ర

సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, మహా:** బహుజనులు సమాజంలో ఎదగాలన్నా నిలదొక్కుకోవాలన్నా చదువు ఒక్కటే మార్గమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్ఘాటించారు. బహుజనులు ఉన్నత చదువులు చదవాలన్న లక్ష్యంతోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ పిల్లల కోసం రాష్ట్ర వ్యాప్తంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. రవీంద్రభారతిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 375 వ జయంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని ఆ మహనీయునికి పుష్పాంజలి ఘటించారు.

మిగతా 2లో



02

కృష్ణాష్టమి వేడుకల్లో
### తీవ్ర విషాదం

కరెంట్ షాక్ తగిలి ఆరుగురు మృతి

మరో ముగ్గురికి గాయాలు.. రామంతాపూర్ లో ఘటన

**స్టాక్ మార్కెట్**

| | |
|---|---|
| సెన్సెక్స్ ↗ | 80,597.66 |
| నిఫ్టీ ↗ | 24,631.30 |

**ఈరోజు చికెన్ ధరలు**

1 కేజీ రిటైల్ ధర

| చికెన్ | స్కిన్ లెస్ | బోన్ లెస్ |
|---|---|---|
| 180 | 220 | 230 |

హోల్ సేల్ ధర

| చికెన్ | స్కిన్ లెస్ | బోన్ లెస్ |
|---|---|---|
| 160 | 200 | 210 |

**ఈరోజు గుడ్డు ధరలు**

ఎన్ఈసీసీ గుడ్డు ధర

| 1 పీస్ | ట్రే |
|---|---|
| ₹ 4.85 | 145.5 |

హోల్ సేల్ గుడ్డు ధర

| 1 పీస్ | ట్రే |
|---|---|
| ₹ 4.85 | 145.5 |

రిటైల్ గుడ్డు ధర

| 1 పీస్ | ట్రే |
|---|---|
| ₹ 5.14 | 154.23 |

### యూరియా వార్

నడ్డా కార్యాలయం ముందు ఆందోళన చేస్తాం

- రాష్ట్రానికి లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావాలి
- పార్లమెంట్ ఆవరణలో కాంగ్రెస్ ఎంపీల ఆందోళన




**ఢిల్లీ, మహా:** రాష్ట్రానికి ఇవ్వాల్సిన 3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇవ్వాలంటూ పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు ఆందోళన వ్యక్తం చేశారు.

వివరాలు 3లో

ముంబై గణేశుడికి
### రూ. 474 కోట్ల బీమా

స్వామివారికి 66 కిలోల బంగారం, 336 కిలోల వెండి ఆభరణాలు

వివరాలు 3లో




సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలకు
### మహార్ధశ

- కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ ఆఫీసులు
- రోల్ మోడల్‌గా కార్యాలయాలను నిర్మించబోతున్నాం :మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- రేపు గచ్చిబౌలిలో సీఎం రేవంత్ రెడ్డి చేత శంకుస్థాపన
- సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష

02

## కేంద్ర మంత్రి బండి సమీక్ష

- సీఐఎస్ కార్యకలాపాలపై ఆరా.. కీలక ఆదేశాలు
- సైబర్ మోసగాళ్ల నుండి రూ.5489 కోట్ల స్వాధీనం
- 13 లక్షలకుపైగా బ్యాంకు అకౌంట్ల సీజ్

**న్యూఢిల్లీ, మహా :** సైబర్ మోసగాళ్ల నుండి ఇప్పటి వరకు రూ.5489 కోట్లను రికవరీ చేసినట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అధికారులు వెల్లడించారు. ఆ సొమ్మును బాధితులకు రీఫండ్ చేసేలా నిబంధనలను సులభతరం చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అధికారులను ఆదేశించారు.

మిగతా 2లో






# సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలకు మహర్దశ

- కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ ఆఫీసులు
- రోల్ మోడల్‌గా కార్యాలయాలను నిర్మించబోతున్నాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- రేపు గచ్చిబౌలిలో సీఎం రేవంత్ రెడ్డి చేత శంకుస్థాపన
- సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష



**హైదరాబాద్, మహా:** రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడానికి స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖలో విప్లవాత్మకమైన సంస్కరణలు చేపట్టామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సంస్కరణల వల్ల ప్రజలకు ఇప్పటికే పలు మెరుగైన సేవలు అందుతున్నాయన్నారు. అలాగే భవిష్యత్తులో అత్యుత్తమ సేవలు అందించడానికి వీలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పరిపాలనకు ఇబ్బంది లేకుండా అవసరమైన చోట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరించి ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను నిర్మించబోతున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యాలయాల వల్ల పనితీరు మెరుగుపడడమే కాకుండా పర్యవేక్షణ సులభమవుతుందని, అవినీతిని కూడా తగ్గించవచ్చని అన్నారు. కార్యాలయాల మధ్య పనిభారం సమానంగా ఉండడంతో పాటు దస్త్రాల ప్రాసెసింగ్ వేగవంతం అవుతుందని తెలిపారు.

**సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ఒక రోల్ మోడల్‌గా..**

మొదటి దశలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి నాలుగు జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 సమీకృత భవనాల పరిధిలోకి తీసుకురాబోతున్నామని వెల్లడించారు. అలాగే రంగారెడ్డి ఆర్వో ఆఫీస్, గండిపేట, షేర్‌లింగంపల్లి, రాజేంద్రనగర్ నాలుగు ఆఫీసులను గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ (తాలిమ్) కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్‌లుగా నిర్మిస్తున్నామన్నారు. ఈ ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఒక రోల్ మోడల్‌గా తయారవుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ భవనానికి రేపు శంకుస్థాపన చేయనున్నారన్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లపై సోమవారం అధికారులతో సమీక్ష నిర్వహించారు.

**మరో పదమూడు కార్యాలయాల కోసం..**

అబ్దుల్లాపూర్, పెద్ద అంబర్ పేట్, హయత్‌నగర్, వనస్థలిపురం ఇంటిగ్రేటెడ్ కార్యాలయం కోహెడ్‌లో.. అలాగే మహేశ్వరం, ఇబ్రహింపట్నం, శంషాబాద్‌కు సంబంధించి మహేశ్వరం మండలంలోని మంకాల్‌లో.. ఆర్వో మేడ్చల్, కుత్బుల్లాపూర్, కీసర, శామీర్‌పేట్‌కు సంబంధించి కండ్లకోయలో.. ఉప్పల్, నారపల్లి, కాప్రా, ఘట్‌కేసర్, మల్కాజ్‌గిరికి సంబంధించి బోడుప్పల్‌లో, బంజారాహిల్స్, ఎస్.ఆర్. నగర్, గొల్కొండకు సంబంధించి బంజారాహిల్స్‌లో.. ఆజంపూరా, చార్మినార్, దూద్‌బౌలి సంబంధించి మలక్‌పేటలో ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. మరో పదమూడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల కోసం నాలుగు చోట్ల భవనాల కోసం స్థలాలను గుర్తించాలని ఆయా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రజల సమయాన్ని ఆదా చేసే విధంగా పారదర్శకంగా, అవినీతి రహితంగా సేవలు అందించేలా అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తీసుకువచ్చిన స్లాట్ బుకింగ్ విధానం విజయవంతంగా అమలవుతుందని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలోని 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏప్రిల్ 10 నుంచి దశల వారీగా స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలు చేస్తున్నామని, ఇప్పటి వరకు దాదాపు 3 లక్షల స్లాట్ బుకింగ్‌లు నమోదయ్యాయని వెల్లడించారు.

# బీసీ రిజర్వేషన్లకు మోదీ, కిషన్ రెడ్డే అడ్డు

## తెలంగాణలోనూ ఓట్ల చోరీకి కుట్ర.. సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

(మొదటిపేజీ తరువాయి)

పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు, సలహాదారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలబడ్డ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం తెలంగాణ సమాజానికి ఆదర్శంగా నిలబడాలని, అందుకే గుండెకాయ లాంటి సచివాలయం ఎదురుగా ట్యాంక్‌బండ్ పైన ఏర్పాటు చేస్తున్నా అని ముఖ్యమంత్రి చెప్పారు. 'సర్దార్ పాపన్న గౌడ్ నిర్మించిన ఖిలాషాపూర్ కోటను చారిత్రక క్షేత్రంగా, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తున్నాం. వందేళ్లుగా ఎదురుచూస్తున్న బడుగు, బలహీన వర్గాలకు ఇచ్చిన మాట ప్రకారం ఏ రాష్ట్రంలో జరగని కుల గణనను తెలంగాణలో పూర్తి చేసి బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని సంకల్పించాం. నూటికి నూరు శాతం చిత్తశుద్ధితో పకడ్బందీగా జనాభాను లెక్కించి సమగ్ర సమాచారం సేకరించాం. తొండి వాదనలతో ప్రభుత్వం తీసిన లెక్కలను వక్రీకరిస్తే మళ్లీ రాబోవు వందేళ్ల వరకు బహుజనులకు న్యాయం జరగదు. క్షుణ్ణంగా ప్రతి అంశాన్ని పరిగణలోకి తీసుకుని అత్యంత పకడ్బందీగా సమాచారాన్ని సేకరించి క్రోడీకరించాం. ఆ వివరాల ఆధారంగానే బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం, విద్య ఉద్యోగావకాశాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మంత్రిమండలి తీర్మానించి శాసనసభలో సమగ్ర చర్చ చేసి ఆమోదించిన రెండు బిల్లులను గవర్నర్ కు పంపించాం. అలాగే స్థానిక సంస్థల్లో మొత్తం రిజర్వేషన్లు 50 శాతం దాటడానికి వీలులేకుండా గత ప్రభుత్వం చేసిన పంచాయతీ రాజ్ చట్టం అడ్డంకిగా మారడంతో ఆ గరిష్ట పరిమితిని తొలగిస్తూ ఆర్డినెన్స్ జారీ చేశాం. ఆ



మూడింటినీ గవర్నర్ రాష్ట్రపతి గారికి పంపించారు. వాటిని ఆమోదించాల్సిన అవసరం ఉంది. గడిచిన అయిదు నెలలుగా పెండింగ్‌లో పెట్టారు. వాటిని ఆమోదించాలని కేంద్రంపై ఒత్తిడి చేయడానికి యావత్ మంత్రిమండలి, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజా సంఘాల ప్రతినిధులందరం ఢిల్లీలో ఆందోళన చేశాం. కుల గణన లెక్కల్లో ఎక్కడా ఒక్క తప్పు లేదు. ప్రతి 150 ఇండ్లకు ఒక ఎన్యుమరేటర్ చొప్పున 95 వేల మంది ఎన్యుమరేటర్లు 60 రోజుల పాటు ఇంటింటికీ తిరిగి సమాచారాన్ని సేకరించారు. ఆ సమాచారాన్ని సంపూర్ణంగా కంప్యూటర్ లో క్రోడీకరించాం. దేశంలో మత ప్రాతిపదికన రిజర్వేషన్లకు చట్టంలోనే తావు లేదు. తెలంగాణ పంపించిన రెండు బిల్లులు, ఆర్డినన్స్‌లో అందుకు సంబంధించి ఒక ముక్కలేదు. వెనుకబాటు తనం ఆధారంగానే రిజర్వేషన్లు కల్పించాం. సమస్యలన్నీ ఒక్కొక్కటిగా అధిగమిస్తూ ముందుకు పోవాలి. ప్రస్తుత పరిస్థితుల్లో బహుజనులు చదువుకోవడం ద్వారానే తలరాత మార్చుకోగలరు. బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం కావాలంటే అందరూ చదువుకోవాలి. అప్పుడే రాష్ట్రం అభివృద్ధి జరిగి ఆర్థిక వ్యవస్థ నిలదొక్కుకుంటుంది' అని ఉద్ఘాటించారు.


**తెలంగాణలో ఓట్లచోరీ**

తెలంగాణలోనూ దొంగ ఓట్ల ద్వారా ఓట్ల చోరీ ) చేసే కుట్ర చేస్తున్నారని, అందరం కలిసికట్టుగా వారి భరతం పడదామని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఓటు హక్కును దొంగిలించిన వారిని శిక్షించాలని రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తున్నారని త్వరలో నేను, డిప్యూటీ సీఎం ఆ పాదయాత్రలో పాల్గొని మద్దతు ఇస్తామన్నారు.

**విగ్రహానికి శంఖుస్థాపన**

సచివాలయం ఎదురుగా సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ చొరవతో అంకురార్పణ జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ఈ విగ్రహ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, మాజీ ఎంపీ మధు యాష్కీ పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ అల్లకల్లోలం




(మొదటిపేజీ తరువాయి)

ఊర్లు, పొలాలు, చెరువులకు తేడా లేకుండా అంతా నీరే కనిపిస్తోంది. క్లౌడ్ బరస్ట్ లాగా.. సడన్ గా వస్తున్న వర్షం గంటల్లోనే గ్రామాలను, వీధులను చెరువులు చేసి వెళ్తోంది. తేరుకునేలోగా మళ్ళీ పంజా విసురుతోంది. వరద జిల్లా మొత్తాన్ని కమ్ముకుంది. ఆదిలాబాద్ జిల్లాను కమ్ముకున్న జలగండంపై ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని ఇళ్లలోకి వరద నీరు చేరుకుని ఇంట్లో ఫర్నీచర్, కూరగాయలు, బియ్యం, బట్టలూ.. ఇలా అన్నీ నీళ్ల పాలయ్యాయి. ఇంటా బయట మోకాలి ఎత్తు నీళ్లు చేరుకోవడంతో ఏం చేయాలో.. ఎటు పోవాలో అర్థం కాని పరిస్థితితో తీవ్ర ఆందోళన చెందారు. ఆదివారం రాత్రి నుంచి కురుస్తున్న కుండపోత వర్షానికి సోమవారం జిల్లా కేంద్రం నది నడి పట్టణంలోకి వచ్చిందా అన్నట్లు పరిస్థితి మారింది. పట్టణంలో కాలనీలన్నీ జలమయం అయ్యాయి. ఆదిలాబాద్ పట్టణంలోని దోబి కాలనిలో ఇండ్లలోకి భారీగా చేరిన వరదనీరు చేరుకుంది. వరద నీటిలో పర్నిచర్, తిండిగింజలు అన్నీ మునిగిపోయాయి. దీంతో నిత్యావసర వస్తువులకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆహార పదార్థాలు వరద నీటిలో కూరుకుపోవడంతో అలమటించారు. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోని పరిస్థితులపై సమీక్షించిన మంత్రి జూపల్లి క్రిష్ణారావు మంగళవారం నిర్మల్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాల్లో పర్యటిస్తున్నారు.

**కట్టలు తెంచుకుంటున్న చెరువులు**

చెరువులు కట్టలు తెంచుకుని వస్తున్నాయా అన్నట్లుగా భారీ వరద ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలను భయపెడుతోంది. వరద భయానికి ముందస్తు హెచ్చరికలు జారీచేస్తూ గ్రామాల్లో డప్పు చాటింపులు వేస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. కొమురం భీం జిల్లా సిర్పూర్ టీ మండలం వెంకట్రావ్ పేట్ గ్రామంలో డప్పు చాటింపు వేశారు. భారీ వర్షాలతో ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందోనని .. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీచేశారు. బోరజ్ మండలంలో తర్నామ్ వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఉప్పెనను మరిపించేలా వాగు ప్రవహిస్తుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దీంతో ఆ ఏరియాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. ప్రజలు వాగు వైపు వెళ్లకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రమాదాన్ని ముందే ఊహించి వర్షంలో సైతం అక్కడే ఉండి ప్రజలను అటుగా వెళ్లకుండా అడ్డుకుంటున్నారు.



# కృష్ణాష్టమి వేడుకల్లో తీవ్ర విషాదం

## కరెంట్ షాక్ తగిలి ఆరుగురు మృతి

### మరో ముగ్గురికి గాయాలు.. రామంతాపూర్ లో ఘటన

**హైదరాబాద్, మహా :** హైదరాబాద్ రామంతాపూర్‌లో జరిగిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు విషాదంగా ముగిశాయి. రథోత్సవంలో ఊహించని ప్రమాదం జరిగి ఐదుగురు మృతి చెందారు. రథం విద్యుత్ తీగలకు తగలడంతో ఈ దుర్ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఆదివారం అర్ధరాత్రి జరిగిన ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. అప్పటి వరకు ఉత్సాహంగా కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా రథోత్సవంలో పాల్గొన్నవారు చనిపోవడంతో విషాద ఛాయలు అలుముకున్నాయి.

నగరంలోని రామంతాపూర్ గోకుల్‌నగర్‌లో.. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా రథంతో ఊరేగింపులో విద్యుత్ తీగలు తగిలి ఐదుగురు చనిపోయారు. రథానికి విద్యుత్ తీగలు తగలడంతో ఈ ప్రమాదం జరిగింది. శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి కాగా.. ఆదివారం ఈ రథోత్సవాన్ని నిర్వహించారు. అయితే ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఊరేగింపు నిర్వహించిన తర్వాత అందరూ వెళ్లిపోతున్న సమయంలో ఈ ఘటన జరిగింది. ఈ ఘటనలో మరో నలుగురు కూడా తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. అయితే ఈ ఘటనలో గాయపడిన వారిలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి గన్‌మెన్ శ్రీనివాస్ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో చనిపోయిన వారిని రాజేంద్రరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, కృష్ణయాదవ్, రుద్రవికాస్, సురేష్ యాదవ్‌గా గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హైదరాబాద్‌లో కృష్ణ జన్మాష్టమి వేడుకల్ని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. నగరంలోని పలు ప్రాంతాల్లో ఈ వేడుకల్ని నిర్వహిస్తున్నారు.. ఉట్లోత్సవంతో పాటుగా స్థానికంగా రథోత్సవం నిర్వహిస్తారు. రథోత్సవానికి తోడు వరుసగా మూడు రోజులు (స్వాతంత్ర్య దినోత్సవం (శుక్రవారం), శనివారం ( శ్రీకృష్ణ జన్మాష్టమి), )ఆదివారం)) సెలవులు వచ్చాయి. అయితే ఆదివారం సెలవు దినం కావడంతో స్థానికులు భారీగా తరలివచ్చారు.. ఆదివారం రాత్రి ఈ ఊరేగింపు మొదలైంది.. అది ముగిసిన తర్వాత ఈ ఘటన జరిగిందని స్థానికులు చెబుతున్నారు. అయితే రథానికి కరెంట్ తీగలు తగలడంతో ఈ ఘటన జరిగింది.

**మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం..**

హైదరాబాద్‌లో సోమవారం తెల్లవారుజామున దారుణ ఘటన చోటు చేసుకుంది. రామాంతపూర్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా విద్యుత్ షాక్‌తో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరొకరు మరణించగా.. మృతుల సంఖ్య 6కు చేరింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. మృతుల కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చింది. ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించింది. ఈ ఘటనలో గాయపడిన వారికి వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ ఘటనపై హైదరాబాద్ కలెక్టర్ ఆధ్వర్యంలో సమగ్ర విచారణకు ఆదేశించినట్లు మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు.

# సబితా ఇంద్రారెడ్డికి బిగ్ షాక్

## సీబీఐ అప్పీల్ తో హైకోర్టు నోటీసులు



**హైదరాబాద్, మహా :** మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి తెలంగాణ హైకోర్టు షాక్ ఇచ్చింది. ఓబుళాపురం మైనింగ్ కేసులో నోటీస్ జారీ చేసింది. అప్పుడు గనుల శాఖ మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డితో పాటు పరిశ్రమల శాఖ కార్యదర్శి కృపానందంకు కూడా నోటీసులు వచ్చాయి. వీరు ఈ కేసులో ఏ8, ఏ9 నిందితులుగా ఉన్నారు. వీరిద్దరిని నిర్దోషులుగా ప్రకటిస్తూ మే 6వ తేదీన నాంపల్లి సీబీఐ కోర్టు తీర్పు ఇవ్వగా.. దీనిని సవాల్ చేస్తూ సీబీఐ.. హైకోర్టులో అప్పీలు చేసింది. ఈ కేసులో వీరిద్దరికి శిక్ష విధించాలని సీబీఐ తన పిటిషన్‌లో కోరింది. ఆసక్తికరంగా.. ఈ కేసు విచారణ నుంచి జస్టిస్ బి.విజయసేన్ రెడ్డి తప్పుకున్నారు. గతంలో నిందితుల్లో ఒకరి తరఫున తాను వాదనలు వినిపించినందున ఈ కేసును విచారించలేనని ఆయన తెలిపారు. ఇప్పుడు మరో న్యాయమూర్తి ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించారు.

**మంత్రిగా అనుమతులు..**

అంతరగంగమ్మ కొండల్లో మైనింగ్ లీజులు కట్టబెట్టడంలో సబితా ఇంద్రారెడ్డి, కృపానందంల పాత్ర ఉందని సీబీఐ తన అప్పీలులో పేర్కొంది. వీరు కీలక పాత్ర పోషించడం వల్లే ఓబుళాపురం మైనింగ్ కంపెనీ (ఓఎంసీ) అక్రమంగా 29.32 లక్షల టన్నుల ఖనిజాన్ని తరలించిందని సీబీఐ ఆరోపించింది. కృపానందం 2005 నవంబర్‌లో ఓఎంసీకి తాత్కాలిక లీజు మంజూరు చేశారని.. దీనికి అప్పటి గనుల శాఖ మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డి ఆమోదం తెలిపారని వివరించింది. కేంద్ర హోంశాఖ సంయుక్త కార్యదర్శి అనిల్ సుబ్రమణియన్ ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను సీబీఐ కోర్టు పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా నిర్దోషులుగా ప్రకటించిందని సీబీఐ వాదించింది.

**బెయిల్‌పై గాలి జనార్ధన్ రెడ్డి**

సీబీఐ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు సబితా ఇంద్రారెడ్డి, కృపానందానికి కౌంటర్ పిటిషన్ దాఖలు చేయాలని నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను వచ్చే నెలకు వాయిదా వేసింది. ఈ కేసులో ప్రధాన నిందితులైన గాలి జనార్దన్ రెడ్డి, బీవీ శ్రీనివాసరెడ్డి, మెఫజ్ అలీ ఖాన్, వీడీ రాజగోపాల్ లకు ఏడేళ్ల జైలు శిక్ష, జరిమానాను నాంపల్లి సీబీఐ కోర్టు గతంలో విధించింది. అయితే.. తాజాగా గాలి జనార్దన్ రెడ్డితో పాటు మిగతా నలుగురు దోషులకు తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో మరిన్ని విచారణలు, కోర్టులో జరిగే వాదనలు కీలకంగా మారే అవకాశాలు ఉన్నాయి.

# నేడు జిల్లాలో మంత్రి జూపల్లి పర్యటన

## వరద ప్రభావిత ప్రాంతాల పరిశీలన.. అధికారులతో వర్షాలపై సమీక్ష

**ఆదిలాబాద్ మహా :** తెలంగాణ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, ఎక్సైజ్ శాఖ , ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు నేడు జిల్లాలో పర్యటించనున్నారు. మంగళ, బుధవారాల్లో నిర్మల్ , ఆదిలాబాద్ , ఆసిఫాబాద్ జిల్లాలను సందర్శించనున్నారు. జిల్లాల్లోని వర్ష ప్రభావిత ప్రాంతాలను ఆయన పరిశీలించనున్నారు. నేడు 19న ఉదయం 10:00 గంటలకు నిర్మల్ జిల్లాకు చేరుకుంటారు. ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు నిర్మల్ జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల పరిశీలన అనంతరం ఐడిఓసీ నిర్మల్‌లో వరదలపై అధికారులతో సమీక్షా సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1:00 గంటలకు నిర్మల్ నుండి ఆదిలాబాద్ జిల్లాకు బయలుదేరుతారు .మధ్యాహ్నం 2:00 నుండి సాయంత్రం 6:00 వరకు ఆదిలాబాద్ జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించనున్నారు. అనంతరం వరదలపై సమీక్షా సమావేశం లో పాల్గొని సాయంత్రం 6:30 గంటలకు ఆదిలాబాద్ నుండి కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా బయలుదేరుతారు. రాత్రి రెబ్బన మండలంలోని గోలేటి ఎసీసీఎల్ గెస్ట్ హౌజ్ లో బస చేసి ఉదయం 830కు అక్కడినుండి జిల్లాలోని వర్ష బీభత్సానికి దెబ్బతిన్న ప్రాంతాలను సందర్శిస్తారు.మధ్యాహ్నం ఒంటి గంటకు ఐడీవోసీ సమావేశ మందిరంలో అధికారులతో వరదలపై సమీక్షించి మధ్యాహ్నం 2గంటలకు అక్కడినుండి హైదరాబాద్ కు రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి వెళతారు.

# కేంద్ర మంత్రి బండి సమీక్ష

(మొదటిపేజీ తరువాయి)

అత్యంత ప్రాధాన్యత కలిగిన కేసుల్లో సైబర్ కమాండోల సేవలను సమర్థంగా వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. న్యూఢిల్లీలోని నార్త్ బ్లాక్ లోని తన కార్యాలయంలో సైబర్ అండ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ డివిజన్ (సీఐఎస్) కార్యకలాపాలను కేంద్ర మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (ఐ4సీ) ప్రాధాన్యతను వివరించారు. సైబర్ నేరాలపై పోరాటంలో కేంద్ర, రాష్ట్రాల మధ్య సమన్వయం కల్పించే ప్రధాన కేంద్రంగా ఐ4సీ పనిచేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో హోం మంత్రి అమిత్ షా ఆదేశాల మేరకు సైబర్ మోసాల నియంత్రణలో భాగంగా తీసుకున్న చర్యలను కేంద్ర మంత్రికి సంబంధిత శాఖ అధికారులు వివరించారు. సైబర్ మోసాల బాధితుల నుండి ఇప్పటి వరకు రూ.5489 కోట్లను రికవరీ చేసినట్లు తెలిపారు. దీంతోపాటు 12 లక్షలకుపైగా సిమ్‌లు/మొబైల్ హ్యాండ్‌సెట్లను బ్లాక్ చేసినట్లు పేర్కొన్నారు. అట్లాగే రూ.4631 కోట్లు విలువైన మోసపూరిత లావాదేవీలను అడ్డోవడం జరిగిందని, అందులో భాగంగా 13.3 లక్షల మ్యూల్ అకౌంట్లను (సైబర్ మోసాల్లో డబ్బు తరలించడానికి వాడే బ్యాంకు ఖాతాలు) ఫ్రీజ్ చేసినట్లు వివరించారు. ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (ఐ4సీ)లో భాగంగా జాతీయ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్ సీఆర్ పీ), 1930 - సిటిజన్ ఫైనాన్షియల్ సైబర్ ఫ్రాడ్ రిపోర్టింగ్ అండ్ మానిటరింగ్ సిస్టమ్ (సీఎఫ్ సీఎఫ్ ఆర్ఎంఎస్), సైబర్ మల్టీ ఏజన్సీ సెంటర్ (సైమ్యాక్), రిపోర్ట్ అండ్ చెక్ సస్పెక్ట్ సౌకర్యం, సస్పెక్ట్ రిజిస్ట్రీ, సమన్వయ్ ప్లాట్‌ఫాం, సైబర్ ఫ్రాడ్ మిటిగేషన్ సెంటర్, సైబర్ కమాండోల ద్వారా విస్తృత సేవలు అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అట్లాగే కేంద్ర రాష్ట్రాలతోపాటు కేంద్ర పాలిత ప్రాంతాల పోలీస్ సిబ్బంది, న్యాయవాదులు, న్యాయమూర్తుల సామర్థ్యాల అభివృద్ధికి సైతం పలు కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. అట్లాగే సోషల్ మీడియా, పత్రికలు, ప్రసార భారతి, ఆకాశవాణి ద్వారా సైబర్ మోసాలపై ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అందులో భాగంగా 1930 పేరుతో సిటిజన్ ఫైనాన్షియల్ సైబర్ ఫ్రాడ్ రిపోర్టింగ్ అండ్ మానిటరింగ్ సిస్టమ్ హెల్ప్‌లైన్ ను ఏర్పాటు చేసినట్లు వివరించారు.

అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ జీ20 సదస్సు, శ్రీరామ మందిర్ ప్రారంభం, మహాకుంభ్, ఆపరేషన్ సింధూర్ వంటి జాతీయ ప్రాధాన్యత కలిగిన కార్యక్రమాల సమయంలో ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లు ఏర్పాటు చేసి సైబర్ దాడులను విజయవంతంగా ఎదుర్కోవడంలో కేంద్ర హోంమంత్రిత్వ శాఖ అధికారులు కీలక పాత్ర పోషిస్తున్నారని అభినందించారు. సైబర్ మోసాల బాధితులకు తిరిగి చెల్లించాల్సిన డబ్బు రీఫండ్ ప్రక్రియను సులభతరం చేయాలని, లా ఎన్ఫోర్స్‌మెంట్ ఏజన్సీలకు ఆధునిక పరికరాలు, శిక్షణతో దర్యాప్తు సంస్థల సామర్థ్యాన్ని మరింతగా పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు, చిన్నారులు లక్ష్యంగా సాగే ఆన్‌లైన్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి గుర్తింపు, రిపోర్టింగ్, బాధితుల సహాయ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.అత్యవసర కేసుల కోసం సైబర్ కమాండోలు సరైన రీతిలో నియమించాలి.సైబర్ మోసాలపై అవగాహన పెంచేందుకు, హెల్ప్‌లైన్ 1930 మరియు cybercrime.gov.in ద్వారా ఫిర్యాదు చేయడానికి ఉత్సాహపరిచే విధంగా స్థానిక భాషల్లో ప్రజా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. ఎన్‌సీఆర్ పీలో నమోదు అయ్యే సైబర్ నేరాల ఫిర్యాదుల కోసం ఢిల్లీ పోలీస్ లాగానే ఈజీరో ఎఫ్ఐఆర్ విధానాన్ని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ప్రారంభించే మార్గాలను అన్వేషించాలని సూచించారు.




# ఇండియా కూటమి భారీ స్కెచ్

.. ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా తిరుచ్చి శివ

**మహా:** ప్రతిపక్ష ఇండియా కూటమి తమ ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా డీఎంకే సీనియర్ నేత, రాజ్యసభ ఎంపీ తిరుచ్చి శివను బరిలోకి దింపే అవకాశం కనబడుతోంది. తమిళనాడుకు చెందిన సీపీ రాధాకృష్ణన్‌పై అదే రాష్ట్రానికి చెందిన సీనియర్ పొలిటిషియన్ తిరుచ్చి శివను పోటీ చేయించాలని ఇండియా కూటమి పరిశీలిస్తోన్నట్లు సమాచారం. శివను అభ్యర్థిగా ఎంచుకోవడం వల్ల ప్రతిపక్షాలు ప్రాంతీయ రాజకీయాల చిక్కులను అధిగమించడంలో కూడా సహాయపడుతుందని ఇండియా కూటమి భావిస్తోంది.

# సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌పై అభిశంసన

## అభిశంసన తీర్మానం పెట్టేందుకు ఇండియా కూటమి ప్లాన్



**ఢిల్లీ, మహా:** ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్‌పై అభిశంసనకు ప్రతిపక్షం రెడీ అవుతోంది. ఈ వ్యవహారంపై తాము త్వరలో నిర్ణయం తీసుకుంటామని కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్‌గఢీ మీడియాకు వెల్లడించారు. సీఈసీని తొలగించాలంటే పార్లమెంట్ ఉభయ సభల్లో మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం. అయితే ప్రతిపక్షాలకు పార్లమెంట్‌లో అంతమంది సభ్యులు లేరు. ఓటు చోరీ అంశంపై చర్చించాలని విపక్షాలు పట్టుపట్టడంతో ఎంపీల నినాదాల మధ్యే లోక్‌సభ కొనసాగుతోంది. సోమవారం కూడా ఉభయసభల్లో విపక్షాల ఆందోళన కొనసాగింది. బీహార్‌లో జరిగిన సిర్ ప్రక్రియపై చర్చ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాయి. విపక్షాల ఆందోళన నేపథ్యంలో లోక్‌సభను ఇవాళ మధ్యాహ్నానికి వాయిదా వేశారు. ఒకవేళ ప్రభుత్వ ప్రాపర్టీ డ్యామేజ్ అయితే అప్పుడు కఠిన చర్యలు తీసుకుంటామని స్పీకర్ ఓం బిర్లా హెచ్చరించారు.




# ముంబై గణేశుడికి రూ. 474 కోట్ల బీమా

**స్వామివారికి 66 కిలోల బంగారం, 336 కిలోల వెండి ఆభరణాలు**

**మహా:** దేశంలోనే అత్యంత సంపన్న గణేష్ మండలిగా పేరుగాంచిన ముంబై కింగ్స్ సర్కిల్‌లోని జీఎస్‌బీ సేవా మండల్, ఈ ఏడాది గణేష్ చతుర్థి ఉత్సవాల కోసం భారీ బీమా చేయించింది. ఈ సంవత్సరం ఏకంగా రూ. 474.46 కోట్ల విలువైన బీమా పాలసీని తీసుకోవడం విశేషం. గత ఏడాది ఈ మొత్తం రూ. 400 కోట్లుగా ఉండగా, ఈసారి గణనీయంగా పెరిగింది. ఈ బీమా కవరేజీ ఇంత పెద్ద మొత్తంలో పెరగడానికి ప్రధాన కారణం బంగారం, వెండి ఆభరణాల విలువ పెరగడమేనని నిర్వాహకులు తెలిపారు. ప్రస్తుతం స్వామివారికి అలంకరించే 66 కిలోల బంగారం, 336 కిలోల వెండి ఆభరణాల విలువ అధికంగా ఉంది. గత సంవత్సరం 10 గ్రాముల బంగారం ధర రూ. 77,000 ఉండగా, ప్రస్తుతం అది రూ. 1,02,000కి చేరింది. ఈ కారణంగానే కేవలం ఆభరణాల రక్షణ కోసం తీసుకున్న 'ఆల్ రిస్క్' పాలసీ విలువ గత ఏడాది రూ. 43 కోట్ల నుంచి ఈసారి రూ. 67 కోట్లకు పెరిగింది.ఈ మొత్తం రూ. 474.46 కోట్ల పాలసీలో అధికభాగం వాలంటీర్లు, పూజారులు, వంట సిబ్బంది, భద్రతా సిబ్బంది వంటి వారి వ్యక్తిగత ప్రమాద బీమా కోసమే కేటాయించారు. దీని విలువ రూ. 375 కోట్లుగా ఉంది. మండపానికి వచ్చే భక్తులు, పండల్, ఇతర నిర్మాణాల రక్షణ కోసం ప్రజా బాధ్యత (పబ్లిక్ లయబిలిటీ) కింద రూ. 30 కోట్ల కవరేజీని తీసుకున్నారు.

# యూరియా వార్

(మొదటిపేజీ తరువాయి)

అనంతరం ఢిల్లీలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు మీడియాతో మాట్లాడారు. కేంద్రం వెంటనే యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నిసార్లు కోరినప్పటికీ కేంద్రం జాప్యం చేస్తోందని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి అన్నారు. రైతులు ఇప్పటికే పెద్ద ఎత్తున్న ఆందోళన చేస్తున్నారని.. రాష్ట్ర సమస్యను లేవనెత్తాలనుకున్నప్పుడల్లా పార్లమెంట్ వరుసగా వాయిదా వేస్తూ వచ్చారని తెలిపారు. 8 మంది బీజేపీ ఎంపీలు ఉండి రాష్ట్రం కోసం ఏం చేస్తున్నారని నిలదీశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు బీజేపీ ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ప్రస్తుతం కేంద్ర ఎరువుల రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డా అపాయింట్మెంట్ కోరినట్లు వెల్లడించారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ఫెర్టిలైజర్స్ స్టాండింగ్ కమిటీలో యూరియా విడుదల చేయాలని కోరుతామని ఎంపీ మల్లు రవి గుర్తు చేశారు. అపాయింట్మెంట్ ఇవ్వకపోతే నడ్డా కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ బీజేపీ ఎంపీలకు సైతం కేంద్రమంత్రి నడ్డాకు ఇచ్చే లేఖను అందజేస్తామని పేర్కొన్నారు. రామగుండంలో ఫెర్టిలైజర్ కంపెనీ ఉంటే ఢిల్లీ నోయిడాలో కూర్చొని అధికారులు విధులు నిర్వహిస్తున్నారని ఈ సందర్భంగా ఎంపీ బలరాం నాయక్ తెలిపారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి

**రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్ బాబు**




**రంగారెడ్డి జిల్లా మహా:** ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించాలని రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్ బాబు అన్నారు. సోమవారం రాచకొండ పోలీసు కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ సుధీర్ బాబు రంగారెడ్డి, మేడ్చల్, భువనగిరి జిల్లాలకు సంబంధించి గణేష్ ఉత్సవాలు నిర్వాహణ పై అదనపు కలెక్టర్లు, డిసిపిలు, మున్సిపల్ కమిషనర్లు, విద్యుత్, వాటర్ వర్క్స్, భాగ్యనగర గణేష్ ఉత్సవ కమిటీ వారితో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ మాట్లాడుతూ... రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో ఈ నెల 27వ తేది నుండి సెప్టెంబర్ 6వ తేది వరకు నిర్వహించే గణేష్ ఉత్సవాలు ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. మండపాల ఏర్పాటు నిబంధనలకు లోబడి ఏర్పాటు చేయాలని తెలిపారు. మండపాల వద్ద ఎటువంటి విద్యుత్, అగ్ని ప్రమాదాలు చోటు చేసుకోకుండా తగిన భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా, ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని తెలిపారు. నిమజ్జనం చేసే సమయంలో చెరువుల వద్ద లైటింగ్, క్రేన్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, శానిటేషన్ చేపట్టి పరిసరాలను శుభ్రంగా ఉండేలా చూడటం జరుగుతుంది అని తెలిపారు. పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటాం అని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా నుండి పాల్గొన్న ఇంచార్జి అదనపు కలెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ... జిల్లాలో గణేష్ ఉత్సవాలు శాంతి భద్రతల మధ్య శాంతియుతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో భువనగిరి అదనపు కలెక్టర్, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్, మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి, విద్యుత్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఆర్ అండ్ బి, వాటర్ వర్క్స్, పోలీసు అధికారులు, భాగ్యనగర గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బహుజన రాజ్యస్థాపన చేసిన పాపన్నగౌడ్

**జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి**




**రంగారెడ్డి జిల్లా మహా :** ట్యాంక్ బండ్ పై రాష్ట్ర ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయనుండటం హర్షనీయమని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ బహుజన రాజ్య స్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా కలెక్టరేట్లోని వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ జిల్లా ఆధ్వర్యంలో జరిగిన వేడుకకు కలెక్టర్ సి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పాపన్నగౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పాపన్నగౌడ్ గౌడ కులవృత్తిని ఎంచుకుని జీవనం సాగిస్తూ భూస్వామ్య వ్యవస్థపై తిరుగుబాటు చేసి తెలంగాణ గడ్డపై దళిత బహుజన మైనార్టీలతో కలిసి ప్రజారాజ్యాన్ని నిర్మించారని తెలిపారు. కుల మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలనే సమసమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో నాటి కాలంలోనే పాపన్నగౌడ్ పోరాటం గొప్ప విషయమని అన్నారు. ఆధిపత్యాన్ని ఎదిరించి బహుజన రాజ్యస్థాపన చేసిన సర్వాయి పాపన్నగౌడ్ అందరికీ ఆదర్శనీయుడని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని బీసీ సంక్షేమ హాస్టళ్లలో ఏవైనా సమస్యలు ఉంటే దృష్టికి తెస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా బీసీ విద్యార్థులకు విద్యలో నైపుణ్యం కోసం ప్రత్యేకంగా శిక్షణా తరగతులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, డీఆర్ ఓ సంగీత, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి కేశూరాం, బీసీ ఫ్రంట్ నాయకుడు, మల్లేష్ యాదవ్, సుధాకర్ గౌడ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారి ఆశీర్వాదం అందరిపై ఉండాలి

**బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్తీక్ రెడ్డి**

**రాజేంద్రనగర్ మహా ;** శ్రావణమా సం చివరి సోమవారం కావడంతో, శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని, శ్రీ వెండికొండ సిద్దేశ్వర స్వామి, జాతర సందర్భంగా సిద్దులు గుట్ట శివాలయంలో, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కార్తీక్ రెడ్డి, శివయ్యను పల్లకిలో ఊరేగించి, ప్రత్యేక పూజలతో పాటు అభిషేకం నిర్వహించారు. శ్రావణ మాసం చివరి సోమవారం కావడంతో, మండల పరిధిలోని గ్రామస్తులు, నగరవాసులతో శ్రీ వెండి కొండ సిద్ధేశ్వర ఆలయంలో పోటెత్తిన భక్తజనం, స్వామి వారి ఆశీస్సులతో నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలలో భారీ మెజార్టీ సాధిస్తుందని కార్తీక్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గువ్వల బాలరాజు తన స్థాయిని మరిచి డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ గురించి పిచ్చి కూతలు కూస్తున్నాడు, ప్రవీణ్ కుమార్ లక్షల మంది పేద విద్యార్థుల భవిష్యత్తును బంగారు బాట గా మార్చి ఎంతో మంది డాక్టర్లు ఇంజినీర్లు, ప్రభుత్వ ఉద్యోగులు కాంట్రాక్టర్లుగా తయ్యారూ చేశారు. కానీ గువ్వల జాతికి ఎం చేశారో చెప్పాలని సవాల్ చేశారు. కార్యకర్తలు ఏడుస్తూ పార్టీ మారొద్దని మొర పెట్టుకున్నా కార్యకర్తల అభిప్రాయాలకు విలువ ఇయ్యకుండా తన సొంత ప్రయోజనాల కోసం పార్టీ మరిన గువ్వల ఆత్మ పరిశీలన చేసుకోవాలని అన్నారు. గువ్వల మాటలు అదుపులో పెట్టుకుని తన మూలాలను గుర్తుపెట్టుకుని మాట్లాడాలి. జాతిని పార్టీని అడ్డం పెట్టుకుని ఎదిగిన గువ్వల బాలరాజ్ ఇప్పుడు జాతిని పార్టీని వదిలి ఒంటరిగా మిగిలిపోయాడున్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బుర్కుంటా సతీష్, ఆలయ కమిటీ సభ్యులు బిఆర్ఎస్ నాయకులు కొనమొల్ల శ్రీనివాస్, రాజేందర్, వెంకట్ రెడ్డి, చక్రధర్ రెడ్డి, శంకర్ రెడ్డి, జయసింహ, చరణ్, రమేష్ బిఆర్ఎస్ నాయకులు ఇతరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులకు సత్వర పరిష్కారం

**జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**

- సంబంధిత అధికారులకు ఆదేశాలు
- రైతులు యూరియా వాడకాని తగ్గించాలి
- జిల్లా స్థాయి అధికారులతో సమన్వయ సమావేశం



**రంగారెడ్డి జిల్లా మహా:** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కార్యాలయంలోనిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజలనుండి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, డీఆర్ఓ సంగీతతో కలిసి అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులను సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 70 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

**జిల్లా స్థాయి అధికారులతో సమన్వయ సమావేశంలో..**

అనంతరం జిల్లా స్థాయి అధికారులతో సమన్వయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ... మండల, గ్రామ స్థాయిలో యూరియా వాడకంపై కెమికల్స్ తగ్గించే విధంగా రైతులకు అవగాహన సదస్సును ఆదర్శ రైతులు, డీపీఓలు గ్రామ స్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు తెలియజేయాలని అన్నారు. ఫర్టిలైజర్ వాడకంలో కెమికల్స్ ఎక్కువగా ఉంటాయని వాటిని వాడితే కలిగే నష్టాలను రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. అదే విధంగా వన మహోత్సవంలో ఆయా శాఖలకు ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలని, ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఆయా స్థాయిలోని ఇండ్లకు పేమెంట్స్ త్వరితగతిన చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహాశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భయంతో విద్యార్థులు...

**శిథిలావస్థలో తరగతి గదులు**

**పాఠశాల నిర్మించి 50 సంవత్సరాలు**

- కొత్త భవనం మంజూరు కోసం కలెక్టర్కు వినతి
- గత సంవత్సరం కంటే పెరిగిన విద్యార్థుల సంఖ్య
- లేనిపక్షంలో తీవ్ర ఆందోళనలు చేస్తాం..ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు



**రంగారెడ్డి జిల్లా మహా:** మంతన్ గౌరెల్లిలో వర్షాకాలం కారణంగా పాఠశాలలోని తరగతి గదులు ఎప్పుడు కూలిపోతయోనని భయంతో విద్యార్థులు చదువుతున్నారని తావునాయక్ అన్నారు. సోమవారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో యాచారం మండలం, మంతన్ గౌరెల్లి గ్రామంలో ఉన్న, ప్రాథమికోన్నత పాఠశాల తరగతి గదులు, వంటగది శిథిలావస్థకు చేరుకున్న సందర్భంగా వెంటనే నూతన పాఠశాల భవనాన్ని, వంట గదికి నిధులు మంజూరు చేసి నిర్మించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి, విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పూర్ణ చందర్ రావుకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీకె తావునాయక్ మాట్లాడుతూ... మంతన్ గౌరెల్లి గ్రామంలో పాఠశాల తరగతి గదులు మొత్తం శిథిలావస్థకు చేరుకుందని అన్నారు. గ్రామంలో పాఠశాల నిర్మించి దాదాపు 50 సంవత్సరాలు అవుతున్న కొత్త భవనాన్ని నిర్మించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. తరగతి గదులను చూసి పిల్లలు పాఠశాలలో ఎలా చదువుకోవాలని, ఏ విధంగా పిల్లలను పాఠశాలకు పంపాలని, తల్లిదండ్రులు భయంతో ఆందోళన పడుతున్నారని అన్నారు. అదేవిధంగా ఇప్పుడు వర్షాకాలం కారణంగా పాఠశాలలోని తరగతి గదులు ఎప్పుడు కూలిపోతయోనని విద్యార్థులు భయంతో చదువుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో చాలామంది ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ నిరుపేద పిల్లలు ఉన్నారు. కానీ గత సంవత్సరం ఉన్న విద్యార్థుల సంఖ్య కంటే ఈ సంవత్సరము విద్యార్థుల సంఖ్య పెరిగినప్పటికీ చాలామంది తల్లి తండ్రులు తరగతి గదులు శిథిలావస్థలో ఉండడంవల్ల, తమ పిల్లలను అప్పు చేసి ప్రైవేటు పాఠశాలకు పంపుతున్నారని అన్నారు. అదేవిధంగా వంటగది శిథిలావస్థకు చేరిందని అన్నారు. ఈ సమస్యలపై గతంలో అధికారుల దృష్టికి తీసుకుపోయిన ఎలాంటి ప్రయోజనం లేదని ఆందోళన చెందారు. కావున కొత్తగా ఐదు గదులను మరియు వంట గదులను తక్షణమే నిధులు మంజూరు చేసి పాఠశాల తరగతి గదులను నిర్మించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థులను విద్యార్థి తల్లిదండ్రులను కలుపుకొని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ డివైఎఫ్ఐ జిల్లా నాయకులు ఎస్ చందు నాయక్, ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు ఎస్ భాస్కర్ నాయక్, డివైఎఫ్ఐ గ్రామ అధ్యక్షులు కుమార్ నాయక్, డివైఎఫ్ఐ కార్యదర్శి బట్టు జంగయ్య, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు రవి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అనంతగిరి శివాలయంలో పోటెత్తిన భక్తజనం

**శ్రీ పణవభక్త ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు..**



**రాజేంద్రనగర్, మహా :** అత్తాపూర్ డివిజన్ పరిధిలోని చిన్న అనంతగిరి శివాలయంలో శ్రీ ప్రణవభక్త సమాజం హైదర్ గూడ అధ్యక్షులు మొంద్ర నర్సింహా, ఆధ్వర్యంలో సోమవారం శ్రావణమాసం చివరి సోమవారం సందర్భంగా ఉదయం గణపతి పూజ, పరమశివునికి అభిషేకం, ఉమామహేశ్వరి అమ్మవారికి కుంకుమార్చన తదుపరి గణపతి హోమము, రుద్రహోమము, నవగ్రహాల పూజలు, ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు వెంకటేష్ పంతులు నేతృత్వంలో నిర్వహించారు. తదుపరి పూర్ణాహుతి, అన్నప్రసాద వితరణలో పలు పార్టీల నాయకులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నవారు. కార్యక్రమంలో పుస్తకాల అశోక్, ఎస్. బీ. హరినాథ్, బర్ల మల్లారెడ్డి, కొండమీది హరినాథ్, నారగూడెం మల్లారెడ్డి, మ్యాడం రామేశ్వరరావు, మ్యాడం మధుసూదన్,మొంద్ర అయిలయ్య, చెట్టిగారి చిన్న, ఎం. బాలు, ఎస్ జయానంద్ రెడ్డి, యూ శ్రీకాంత్, మ్యాడం రాము, సుధాకర్ రెడ్డి, స్వప్న, విజయ్ కుమార్, రాణీ కృష్ణ దంపతులు, ఎస్ బీ శ్రీనాథ్, ఎస్ అశోక్, సులిగే మల్లేష్, కే కిరణ్ చారి, సత్యనారాయణ, ఎల్, వెంకటేష్, గొరిగె రాజు, రావుల జగన్, శెట్టి గారి శేఖర్, కైలా రవీందర్ రెడ్డి, జి. సురేందర్ రెడ్డి, జీ. బల్వంత్ రెడ్డి, పుస్తకాల శేఖర్, రమేష్, కే రాజు, సంతోష్, రఘునందన్, శ్రీకాంత్, సులిగే రమేష్, సులిగే శ్రీనివాస్, ఇంద్రారెడ్డి, నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ వెండికొండ సిద్దేశ్వర స్వామి జాతర

**స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్ మహా ;** శ్రావణమాసం చివరి సోమవారం కావడంతో శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని (సిద్దుల గుట్ట) శ్రీ వెండికొండ సిద్దేశ్వర స్వామి జాతర సందర్భంగా శంషాబాద్ ఏసీపి శ్రీకాంత్ గౌడ్, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో కలిసి శ్రీ వెండికొండ సిద్దేశ్వర స్వామి కి ప్రత్యే అభిషేకము, ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయ పండితులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు ఆశీర్వాదం అందజేశారు. ఈసందర్భంగాఆలయంలోఏర్పాటుచేసినఅన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. కార్యక్రమంలోసీనియర్ నాయకులు గణేష్‌గుప్తా, సిద్దేశ్వర్, గోపాల్ యాదవ్, మహేందర్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






OPINION ఒపీనియన్

# స్పష్టతతో రేవంత్ ముందడుగు

''మా ఆలోచనలో స్పష్టత ఉంది. పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్ గా నిలబెట్టాం ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించింది.13 వేల కోట్ల రూపాయల వ్యయంతో, 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం.గత పాలకుల పాపాలు శాపాలై వెంటాడుతున్నా రైతుల విషయంలో రాజీ పడలేదు.తెలంగాణ రైతును రుణ విముక్తి చేసి, దేశంలో అత్యధిక పంట పండించే దిశగా ప్రోత్సహించాం.ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయం ప్రకటించాం.కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం. రాష్ట్రంలోని 70 లక్షల, 11 వేల,184 మంది రైతులకు ఈ సాయం అందించాం.'' అని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తన ప్రసంగంలో ముఖ్యమంత్రి వివరించారు.''వచ్చే డిసెంబర్ లో విజన్ 2047 ను ఆవిష్కరించబోతున్నాం.2047 నాటికి భారతదేశ ముఖచిత్రాన్ని మార్చే గేమ్ ఛేంజర్ పాత్రలో తెలంగాణ కీలకంగా ఉండాలన్నదే మా సంకల్పం.అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మితమయ్యే భారత్ ఫ్యూచర్ సిటీ... ఆధునిక ప్రపంచానికి గేట్ వేగా ఏ విధంగా ఉంటుందో ఈ పత్రం వెల్లడిస్తుంది.బెంగళూరు, ముంబయి, చెన్నై లాంటి నగరాలు వరదలతో చిన్నాభిన్నం అవుతున్నాయి.ఆ దుస్థితి హైదరాబాద్ కు రాకూడదు అంటే చెరువుల ఆక్రమణ, అక్రమ నిర్మాణాలను నిరోధించాలి.ఆ ఉద్దేశంతోనే హైడ్రాను తీసుకువచ్చాం.సామాజిక న్యాయం కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉంది.యువత తెలంగాణ శక్తికి ప్రతీక. గడచిన పదేళ్లలో యువతను మత్తుకు బానిసలను చేసే కుట్ర జరిగింది.ఆ కుట్రను మేం ఛేదించాం. ఇవ్వాళ తెలంగాణలో డ్రగ్స్ అనే మాట వినబడటానికి వీలు లేకుండా కఠినంగా వ్యవహరిస్తున్నాం'' అని కూడా ఆయన చెప్పారు.



మరోసారి తెరమీదికి ముఖ్యమంత్రి మార్పు అంటూ గడచిన పది రోజులుగా బిఆర్ఎస్ ఒక ప్రచారానికి రూపకల్పన చేసి,దాన్ని ఉధృతం చేస్తోంది.డిసెంబర్ లోపే మార్పు తథ్యమని కూడా ఊదరగొడుతోంది.'ఆయన ఎంతకాలం ఉన్నా మనోడైతే కాద'ని రాహుల్ గాంధీ అనుకుంటున్నట్టు ఒక కథను ప్రచారంలో పెట్టారు.'మనోడు' అంటే బిఆర్ఎస్ ఉద్దేశంలో 'అసలు కాంగ్రెస్' కాదని.రేవంత్ రెడ్డి ఇమేజ్ ను దెబ్బ కొట్టడానికి 'అసలు కాంగ్రెస్' పేరిట చాలాకాలంగా ప్రచారం నడుపుతున్నారు.సీఎం పదవికి ఆశావహులు పెరిగిపోయారని అంటున్నారు.తమ వెంట ఎంతమంది ఎమ్మెల్యేలున్నారని లెక్కలు వేసుకుంటున్నట్టు చెబుతున్నారు.డిసెంబర్ లోపు ముఖ్యమంత్రిని మార్చుతారని బహిరంగంగానే బీజేపీ నాయకులు ఓ వైపు చెబుతుండగా,దాన్ని అందిపుచ్చుకున్న బిఆర్ఎస్ ఇక సీఎం మార్పు అనివార్యం అనే సంకేతాలు ఢిల్లీ కాంగ్రెస్ వర్గాల నుంచి వస్తున్నట్టు అంటున్నది.'మనోడు' కాలేదు అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించినట్టు ఎక్కడా,ఎలాంటి ఆధారాలు లేవు.ఇదొక కల్పిత గాథ.

కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ జరిపిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక పచ్చి బూటకమని,ప్రధాన మంత్రి మోడీ,ఇద్దరు సీఎంలు రేవంత్ రెడ్డి,చంద్రబాబు కలిసి వండివార్చిన వంటకమని బిఆర్ఎస్ ఆరోపిస్తోంది. మేడిగడ్డను పండబెట్టి,బనకచర్ల కోసం గోదావరి నీళ్లను దోచిపెట్టి ఏపీ సీఎం చంద్రబాబుకు గురుదక్షిణగా ఇవ్వడం కోసమే తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కాళేశ్వరంపై దుష్ప్రచారం చేస్తున్నారని బిఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు. ముఖ్యమంత్రి కావడానికి అర్హతలు ఏమిటి?ప్రజాకర్షణ ఉండాలి. ప్రజల్ని హిప్నటైజ్ చేయగలగాలి. ప్రత్యర్థుల్ని బలహీన



- ఎస్.కే.జకీర్, సీనియర్ జర్నలిస్ట్

పరచగలగాలి. ప్రత్యర్థులకన్నా ఒక అడుగు ముందుండాలంటే,వారి ఎత్తుగడలు ముందుగానే పసిగట్టాలి. అందుకు సమాచార వ్యవస్థ ఉండాలి.సమాచార సేకరణకు,గూఢచారుల వినియోగానికి డబ్బు ఖర్చు చేయగలగాలి. తనకంటూ నిబద్ధతతో,అంకితభావంతో పని చేసే ఒక బృందం కావాలి.రాచరికపు జిత్తులు, రణతంత్రపుటెత్తులు తెలిసి ఉండాలి.ముఖ్యంగా ప్రత్యర్థి కన్నా తాను 'బలమైన వ్యక్తి' గా ప్రజలు నమ్మగలగాలి. ప్రజల్ని కన్విన్స్ చేయాలి.ప్రజల్ని ఆకట్టుకలిగే ప్రసంగాలు చేయాలి.ఆ ప్రసంగాలతో జనం రక్తం మరిగేటట్టు చెయ్యాలి.అన్నింటి కంటే కీలకమైనది ధనబలం.డబ్బు నీళ్లలా ఖర్చు చేయగలిగాలి.ఇన్నిరకాల బలాలు,బలగాలు ఉంటే తప్ప ముఖ్యమంత్రి పదవి చేజిక్కించుకోవడం సాధ్యం కాదు.రేవంత్ రెడ్డికి ఈ మెరిట్స్ పుష్కలంగా ఉన్నందువల్లనే హైకమాండ్ ఆయనను గుర్తించి సీఎం పదవికి ఎంపిక చేసింది.ఇక 'అసలు కాంగ్రెస్ నకిలీ కాంగ్రెస్' అని బిఆర్ఎస్ చేస్తున్న ప్రచారం చెల్లుబాటు కాదు.పైగా సీఎంగా ఎవర్ని ఎంపిక చేయాలో,ఎవర్ని మరొక పదవికి ఎంపిక చేయాలో కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయిస్తుంది.ఎర్రవల్లి ఫార్మ్ హౌజ్ తో కాంగ్రెస్ నిర్ణయాలకు ఎలాంటి సంబంధం లేదు.కాగా రేవంత్ రెడ్డి తనకు మంత్రి పదవి లభిస్తే సరిపోతుందని ఏనాడూ అనుకోలేదు.నేరుగా ముఖ్యమంత్రే కావాలనుకున్నారు. ఆయా లక్ష్యంతోనే పని చేసుకుంటూ వెళ్లారు.''నేను ముఖ్యమంత్రి అవుతా'' అని రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీగా ఉన్నప్పుడే,రెండు దశాబ్దాల కిందట తన మనసులోని మాట చెప్పారు.ఆయనతో పాటు ఎమ్మెల్సీగా ఆ సమయంలో పనిచేసిన ప్రొఫెసర్ నాగేశ్వర్ ఈ సంగతి చాలా సందర్భాల్లో చెప్పారు.''ఆయన అలా మాట్లాడినప్పుడు నేను షాక్ అయ్యా'' నని నాగేశ్వర్ అన్నారు.


## రచనలకు ఆహ్వానం

ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.

మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp-
74369 39999


# సర్వేపల్లి నుండి సీపీ వరకు..

**అత్యున్నత రాజ్యాంగ పదవికి ఎన్నికలంటే దేశం చూపు మొత్తం అటువైపే ఉంటుంది. ఆసక్తిని రాజేస్తుంది. విజేత ఎవరన్న ఉత్సుకతను కలిగిస్తుంది. ఈ రాజ్యాంగ పదవులకు ఎప్పుడు ఎన్నికలు జరిగినా అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీ బలపరిచిన అభ్యర్థులే విజయం సాధించడం సహజం. కానీ .. కొన్ని కొన్ని పర్యాయాలు తీవ్ర ఉత్కంఠ రేపిన ఎన్నికలు కూడా ఎన్నో. విపక్షాలు బలపరిచిన అభ్యర్థి గట్టి పోటీ ఇచ్చిన సందర్భాలూ లేకపోలేదు. అవి రాష్ట్రపతి ఎన్నికలైనా.. ఉప రాష్ట్రపతి ఎన్నికలైనా. రాష్ట్రపతి తర్వాత అత్యున్నతమైన రాజ్యాంగ పదవి ఉపరాష్ట్రపతి పదవే. సర్వేపల్లి రాధాకృష్ణన్ నుండి జగదీప్ ధన్ ఖడ్ వరకు ఉప రాష్ట్రపతి పదవిలో కొనసాగిన వారి వివరాలు, విశేషాలు తెలుసుకుందాం.**

ప్రపంచంలో అత్యున్నత పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ కలిగిన దేశంగా భారత్ కు ఓ ప్రత్యేక గుర్తింపు ఉంది. బలోపేతమైన రాజ్యాంగ వ్యవస్థ ఉంది. ఆ వ్యవస్థలో రాష్ట్రపతి పదవి తర్వాత రెండవ అత్యున్నత రాజ్యాంగ పదవి ఉప రాష్ట్రపతి పదవే. ఇప్పటి వరకు ఈ పదవికి అనేక మంది వన్నె తెచ్చారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నుండి జగదీప్ ధన్ ఖడ్ వరకు ఎంతో మంది ఉప రాష్ట్రపతి పదవిని చేపట్టారు. అయితే అత్యధిక కాలం ఆ పదవిలో కొనసాగిన వారిలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రథములు. 1952 మే 13వ తేదీన పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయన 1962 మే 12 వరకు ఆ పదవిలో కొనసాగారు. 1952లో రాధాకృష్ణన్ పై విపక్ష అభ్యర్థిగా ఖాదిర్ హుస్సేన్ ను పోటీకి దింపినా .. సరిగ్గా ఆయన నామినేషన్ పత్రాలు దాఖలు చేయకపోవడంతో రిటర్నింగ్ అధికారి ఖాదిర్ హుస్సేన్ నామినేషన్ ను తిరస్కరించారు. దీంతో రాధాకృష్ణన్ ఏకగ్రీవంగా ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికయ్యారు. దశాబ్దకాలం పాటు ఉప రాష్ట్రపతిగా సేవలు అందించిన ఘనత రాధాకృష్ణన్ కే దక్కింది. ఎవరైనా సరే రెండు పర్యాయాల కంటే ఎక్కువసార్లు ఈ పదవిలో కొనసాగకూడదన్న సాంప్రదాయన్ని ఆయనే ప్రవేశ పెట్టారు. అయితే 1957లో కూడా రాధాకృష్ణన్ ఏకగ్రీవంగా ఉప రాష్ట్రపతికి ఎంపికయ్యారు. అలా ఆయన పదేళ్ళ పాటు పదవిలో కొనసాగారు. ఇక రాధాకృష్ణన్ తర్వాత పదేళ్ళ పాటు ఉప రాష్ట్రపతిగా పని చేసిన ఘనతను మహ్మద్ హమిద్ అన్సారీ సొంతం చేసుకున్నారు. 2007 ఆగస్ట్ 11 న భైరాన్ సింగ్ షెకావత్ పై గెలుపొందిన ఆయన 2017 ఆగస్ట్ 10 వరకు ఆ పదవిలో కొనసాగారు. 2012లో జస్వంత్ సింగ్ పై విజయం సాధించి రెండవ దఫా కూడా ఉప రాష్ట్రపదవిలో కొనసాగారు. సర్వేపల్లి రాధాకృష్ణన్.. హమిద్ అన్సారీలు మాత్రమే ఇప్పటి వరకు అత్యధికాలం ఉప రాష్ట్రపతులుగా పని చేసి రికార్డుల కెక్కారు.

భారత ఉపరాష్ట్రపతిగా పని చేసిన మొదటి ముస్లిం నేత జాకీర్ హుస్సేన్. 1962 మే 13 నుండి 1967 మే 12 వరకు ఆయన ఈ పదవిలో కొనసాగారు. సమంతాసిన్హాపై ఆయన అత్యధిక ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అలాగే ఉప రాష్ట్రపతిగా పని చేసిన తొలి దళిత నేతగా కే. ఆర్ నారాయణన్ ప్రసిద్ధి చెందారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన కాకా జోగిందర్ సింగ్ పై ఆయన ఘన విజయం సాధించి ఉప రాష్ట్రపతి పదవిని చేపట్టారు. తన పదవీకాలంలో ముక్కుసూటిగా, క్రియాశీలకంగా వ్యవహరించి ఎంతో మంది మన్ననలు పొందారు. ప్రభుత్వ నిర్ణయాలను గుడ్డిగా ఆమోదించే వాడు కాదని ఆయనకు పేరు. ఎన్నో విషయాలలో ఆయన నిక్కచ్చిగా, రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించారు. అందుకే ప్రజాస్వామ్య వాదులు నారాయణన్ అంటే అమితంగా ఇష్టపడే వారు. ఇక ఉపరాష్ట్రపతిగా అతి తక్కువకాలం పని చేసింది మాత్రం వరాహగిరి వెంకట గిరి. 1967 మే 13 నుండి 1969 జులై 20 వరకు ఆయన ఆ పదవిలో కొనసాగారు. ఇక పదవిలో ఉండగా మృతి చెందిన నేత కృష్ణకాంత్. 1997 ఆగస్ట్ 21న సూర్జిత్ సింగ్ బర్నాలాపై విజయం సాధించి పదవీ బాధ్యబాధ్యతలు చేపట్టిన కృష్ణకాంత్ .. 2002 జులై 27న పదవిలో ఉండగానే మృతి చెందారు.

ఇప్పటి వరకూ మహిళలు ఎవరూ ఉప రాష్ట్రపతి పదవిని చేపట్టలేదు. అయితే ఆ పదవికి తొలిసారి పోటీ చేసిన ఘనత మాత్రం మార్గరెట్ ఆల్వాకే దక్కింది. గత ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ బలపరిచిన అభ్యర్థిగా జగదీప్ ధనఖడ్ పోటీ చేస్తే .. ఆయనపై కాంగ్రెస్ పక్షాలు బలపరిచిన అభ్యర్థిగా మాజీ కేంద్రమంత్రి మార్గెట్ ఆల్వా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అయితే మొదటిసారిగా ఉప రాష్ట్రపతి పదవికి పోటీ చేసిన మహిళా నేతగా ఆల్వా ఓ రికార్డు నెలకొల్పారు.

ఇప్పటి వరకు ఉప రాష్టపతులుగా పని చేసిన వారిలో సర్వేపల్లి రాధాకృష్ణన్,జాకీర్ హుస్సేన్, డాక్టర్ గోపాల్ స్వరూప్ పాఠక్, బీడీ జెట్టి,వీవీ గిరి, మహ్మద్ హిదయతుల్లా, ఆర్. వెంకటరామన్, డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ, కేఆర్ నారాయణన్, భైరాన్ సింగ్ షెకావత్, కృష్ణకాంత్, అన్సారీ, ముప్పవరపు వెంకయ్య నాయుడు, జగదీప్ ధన్ ఖడ్ ఉన్నారు. ఇప్పుడు ఆ జాబితాలో సీపీ రాధాకృష్ణన్ చేయబోతున్నారు.


## ధన్ ఖడ్ రాజీనామా

**పదవీకాలం పూర్తి కాకుండానే ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన ఏకైక వ్యక్తి జగదీప్ ధన్ఖడ్. 2022 ఆగస్ట్ 11న పదవీ బాధ్యతలు చేపట్టిన ధన్ఖడ్..2027 ఆగస్ట్ వరకు పదవీకాలం వుండగానే తన పదవికి రాజీనామా సమర్పించారు. దీంతో ఇప్పుడు ఆ పదవికి ఎన్డీఏ పక్షాన సీపీ రాధాకృష్ణన్ పోటీలో నిలిచారు.**

## దక్షిణాది నుండి 6వ వ్యక్తి..

ఇప్పటి వరకు దక్షిణాదికి చెందిన సర్వేపల్లి రాధాకృష్ణన్, బీడీ జెట్టి, ఆర్.వెంకట్రామన్, కేఆర్ నారాయణన్, ముప్పవరపు వెంకయ్య నాయుడు తర్వాత ఉపరాష్ట్రపతి పదవిని చేపట్టబోతున్న ఆరవ వ్యక్తి సీపీ రాధాకృష్ణన్. 1957 అక్టోబర్ 20న తమిళనాడులోని తిరుప్పూర్ లో జన్మించిన చంద్రపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్ ఆర్ఎస్ఎస్, జనసంఘ్ లో చురుకైన పాత్ర పోషించారు. కోయంబత్తూర్ లోక్ సభ స్థానం నుండిరెండు సార్లు విజయం సాధించిన రాధాకృష్ణన్ .. రెండు పర్యాయాలు తమిళనాడు రాష్ట్ర బీజేపీ సారథిగా కూడా వ్యవహరించారు. 2023 ఫిబ్రవరి 12న ఝార్ఖండ్ గవర్నర్ గా నియమితులయ్యారు. పుదుచ్చేరి, తెలంగాణ రాష్ట్రాల గవర్నర్ గా కూడా కొంతకాలంపాటు అదనపు బాధ్యతలు నిర్వహించారు. గతేడాది జులై 27న మహారాష్ట్ర గవర్నర్ గా బదిలీ అయ్యారు. ప్రస్తుతం అక్కడే విధులు నిర్వహిస్తూ.. ఇప్పుడు ఉపరాష్ట్రపతి పదవికి పోటీలో నిలిచారు.

-అళహరి శ్రీనివాసాచార్యులు
(సీనియర్ జర్నలిస్ట్)



### సమాజం కోసం సైన్యాన్ని సిద్ధం చేసిన

# మహనీయుడు పాపన్న

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, మహా :** సమాజ హితం కోసం సైన్యాన్ని సిద్ధం చేసిన మహనీయుడు సర్దార్ పాపన్న గౌడ్ అని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కొనియాడారు. సోమవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య తో కలిసి హాజరై పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బహుజనుల సంక్షేమం కోసం అలుపెరగని పోరాటం చేసిన మహా యోధుడు పాపన్న గౌడ్ అన్నారు. పీడితులు ఏకమై ఎదురు తిరిగితే రాజ్యాధికారం సాధించవచ్చని ప్రజలను చైతన్య పరచిన మహనీయుడు అని తెలిపారు. కుల, మత, వర్ణ విభేదాలు లేని సమాజం కోసం పోరాడేందుకు సొంత సైన్యాన్ని సిద్ధం చేసుకుని బహుజన రాజ్య స్థాపన చేశాడని తెలిపారు. సామాజిక న్యాయం కోసం, దోపిడీ వ్యవస్థ నిర్మూలన కోసం, మొగలాయిలను ఎదిరించి బహుజన ప్రజల కోసం అహర్నిశలు కృషి చేశారని వివరించారు. మహానుభావులను ఆదర్శంగా తీసుకుని వారి ఆశయ సాధనకు సమిష్టిగా కృషి చేయాలని వెల్లడించారు. భావితరాలకు తెలిసే విధంగా మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వెనుకబడిన తరగతులు, గౌడ సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల వేతనాలు, పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

**బల్దియాలో సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా**



**వరంగల్ మహా;** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న 452మంది ఔట్ సోర్సింగ్ కార్మికుల జీతాలు వెంటనే ఇవ్వాలని, ఒక్కపూట పనినీ వెంటనే అమలు చేయాలని, హార్టికల్చర్, మలేరియా, వాటర్ సప్లై విభాగాలలో పనిచేస్తున్న డైలీవేజ్ కార్మికులకు కలెక్టర్ గెజిట్ ప్రకారం పెంచిన వేతనాలు అమలు చేయాలని, ఆల్ హెవీ వెహికల్స్ డ్రైవర్స్ పెంచిన 20500 రూపాయలు వెంటనే అమలు చేయాలని, కార్పొరేషన్ లో పనిచేస్తున్న అన్ని విభాగాల మున్సిపల్ కార్మికులకు పిపి కిట్స్, యూనిఫామ్స్ రెయిన్ కోట్స్ తో పాటు రక్షణ కోసం ఇతర మెటీరియల్స్ వెంటనే అందజేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం గ్రీవెన్స్ సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో కమిషనర్ చాంబర్ ఎదుట ధర్నా చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు టి ఉప్పలయ్య, సిఐ టియు జిల్లా కోశాధికారి సింగారపు బాబు మాట్లాడుతూ గత ఆరు నెలల నుండి మున్సిపల్ కార్పొరేషన్ లో కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా పాలకవర్గం, ఉన్నతాధికారులు కార్మికుల జీవితాలతో ఆటలాడుతున్నారని విమర్శించారు. ఆగస్టు 18వ తేదీ వచ్చిన ఇప్పటివరకు వేతనాలు ఇవ్వకుంటే మునిసిపల్ కార్మికులు ఎలా పనిచేయాలి? తమ కుటుంబాన్ని ఎలా పోషించుకోవాలి ఉపవాసాలు ఉంటూ పనిచేయాలా? అని ప్రశ్నించారు. మే 20న జిల్లా కలెక్టర్ డైలీవేజ్ కార్మికుల జీతాలు పెంచుతూ గెజిట్ విడుదల చేసి 4 నెలలు కావస్తున్న ఇంతవరకు జిల్లా కలెక్టర్ గెజిట్ ను అమలు చేయకుండా బల్దియా పెద్దలు కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను ప్రకాష్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు బరుపట్ల మహేష్ పాల్గొన్నారు.



## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్, మహా;** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ డా సత్య శారద అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ డా సత్య శారద , అదనపు కలెక్టర్ జి సంధ్యా రాణి పాల్గొని శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని అన్నారు. ఆయన చూపిన ధైర్యం, తెగువ, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం అందరికీ ఆదర్శమని , వారి ఆశయాలను కొనసాగించాలని పేర్కొన్నారు. మన పూర్వీకుల జీవన పద్ధతుల్ని, కృషిని ప్రతిబింబించే ఈ వృత్తులను మరువకుండా, తదుపరి తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి పుష్పలత, గౌడ్ సంఘ నాయకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ షాపులను ఏర్పాటు చేయాలి



**మందమర్రి, మహా :** మందమర్రి మండలం లేమూరు గుడిపల్లి, సండ్రోన్ పల్లి గ్రామాలలో కొత్త రేషన్ డీలర్ షాపులను మంజూరు చేయాలని కోరుతూ సోమవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కు సామాజికవేత్త వంజరి వెంకటేష్, రెడ్డి రాజుల సాయికిరణ్, కంది ప్రదీప్ కుమార్, బందేల కృష్ణ, అడిగి పుల్ల మురళి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెన్నూరు నియోజకవర్గం మందమర్రి మండలంలో ఉన్న వెంకటాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని లేమురు గుడిపెల్లికి, శంకర్ పల్లె గ్రామపంచాయతీ (సోండ్రోన్ పల్లె) లో నూతన రేషన్ డీలర్ (షాప్) కోటను మంజూరు చేయాలని పేర్కొన్నారు. ఈ రెండు గ్రామాలకు రేషన్ కోట లేకపోవడంతో మూడు కిలోమీటర్ల దూరం ప్రజలు నడిచి వెళ్లి ప్రతి నెల బియ్యం తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. గతంలో అధికారులు రేషన్ కోటలకు (షాపు) ప్రతిపాదనలు పంపించినప్పటికీ అవి నేటికి మంజూరు కాకపోవడంతో పేద ప్రజలు ఆటోలో డీలర్ షాపుకు వెళ్లి సరుకులు తీసుకోవలసి వస్తుందని వెల్లడించారు. ఈ గ్రామాలలో కొత్తగా వివాహం చేసుకున్న వారు కూడా కొత్త రేషన్ కార్డులు కావాలని దరఖాస్తులు చేసుకున్న దృశ్య ప్రస్తుతం మండలంలో కొత్త కార్డులు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని వెల్లడించారు.



### వేగంగా ప్రజావాణి ఫిర్యాదులను

## పరిష్కరించాలి

**జీ డబ్ల్యూ ఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**వరంగల్ మహా;** ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులకు సంబంధిత అధికారులు ప్రాధాన్యత ఇచ్చి వేగవంతంగా ప్రజావాణి ఫిర్యాదులకు పరిష్కారం చూపాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం బల్దియా ప్రదాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తు లను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భం గా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ..

1.ఇంజనీరింగ్....15
2.హెల్త్ & సానిటేషన్.....08
3.ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)..13
4.టౌన్ ప్లానింగ్...41
5.హార్టికల్చర్ ..02
6.నీటిసరఫరా..02

మొత్తం 81 గా అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి , ఇన్చార్జి ఎస్ ఈ, సిటీ ప్లానర్ లు మహీందర్ రవీందర్ రాడేకర్ వెటర్నరీ వైద్యులు డా. గోపాల్ రావు హెచ్ ఓ లు రమేష్ లక్ష్మారెడ్డి డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి తదితరులు పాల్గొన్నారు

# వరద నీరు నిల్వ కుండా పూడిక తొలగింపు చేపట్టాలి

**అన్ని డివిజన్ల నుండి 100% చెత్త సేకరణ జరగాలి**

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**



**వరంగల్ మహా;** గ్రేటర్ వరంగల్ నగరంలోని 66 డివిజన్ల లోని కాలనీలలో ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలలో వరద నీరు నిలిచి ఉండకుండా ఎప్పటికపుడు పూడిక తొలగింపు చేపట్టాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. సోమవారం వరంగల్ పరిధి 13, 22 డివిజన్ ల పరిధి లోని ఏకశిలా నగర్ దేశాయిపేట రోడ్డు చిన్న వడ్డేపల్లి చెరువు కట్ట ప్రాంతాలతో పాటు 22వ డివిజన్ పరిధిలోని కొత్తవాడ బ్యాంక్ కాలనీ మర్రి వెంకటయ్య కాలనీ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి శానిటేషన్ తీరును పరిశీలించారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ వరద ముంపు నివారణ కోసం తగు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఇందుకోసం వరద నీరు వడ్డేపల్లి చెరువు లో కలువ నున్న క్రమంలో కమిషనర్ ఆ ప్రాంతాల్లో పర్యటించి వాస్తవ పరిస్థితులను అధికారులను కార్పొరేటర్ లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పారిశుద్ధ్య సిబ్బంది హాజరును తనిఖీ చేసిన కమిషనర్ ఫీల్డ్ లో పనిచేస్తున్నారో లేదా జవాన్లను అడిగి తెలుసుకున్నారు. ఇద్దరు రెగ్యులర్ జవాన్లు దీర్ఘ కాలికం గా గైర్హాజరు నేపథ్యంలో వారికి వేతనం వస్తుందా తెలుసుకోవడానికి ఆన్ లైన్ లో ఎంక్వైరీ చేశారు, జవాన్ లకు సూచనలు చేస్తూ ప్లాస్టిక్ ను విక్రయిస్తున్న వారికి పెనాల్టీ లు విధించాలని, ప్రతి గృహం నుండి 100% చెత్త సేకరణ జరగాలని, వర్షాకాలం నేపథ్యంలో వరద నీరు నిలువ ఉండకుండా ఉండడానికి ఎప్పటికప్పుడు డ్రైన్ లలో పూడిక ను తొలగించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సురేష్ జోషి, బస్వరాజు కుమారస్వామి, సి ఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, ఏం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, డి ఈ సతీష్, సానిటరీ సూపర్ వైజర్ భాస్కర్, శానిటరీ ఇన్స్పెక్టర్ భీమయ్య, హెల్త్ ఇన్స్పెక్టర్ మధుకర్, తదితరులు పాల్గొన్నారు.



### రైతులకు యూరియా సరఫరాపై

## కలెక్టర్లు దృష్టి సారించాలి

**వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ల తో సమీక్షించిన మంత్రి తుమ్మల**

**వరంగల్ మహా :** వానాకాలం పంట సాగుకు అవసరమైన యూరియా రైతులకు చేరేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణ రావు, వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు లతో కలిసి యూరియా, ఎరువుల లభ్యత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలు నుండి వరంగల్, హన్మకొండ కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, స్నేహ శబరిష్, డిసిపి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్లు జిల్లాలో రైతులకు సరఫరా అయిన యూరియా వివరాలను మంత్రికి వివరించారు. జిల్లాలో ప్రైవేటు, పిఎసిఎస్ సెంటర్ నిర్వాహకులు యూరియా కొరత సృష్టించినట్లు ఐతే చర్యలు తప్పవని , సెంటర్లపై వ్యవసాయ శాఖ క్షేత్ర స్థాయి అధికారులు నిరతరం పర్యవేక్షించి నివేదికలు సమర్పించాలని మంత్రి ఆదేశించడం జరిగిందన్నారు. జిల్లాలోని తాహసిల్దార్లు ,ఎంపిడిఓలు , మండల ప్రత్యేక అధికారులు , పోలీసు అధికారులు యూరియా వాడకం, నిలువలపై పర్యవేక్షణ చేసి రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకొంటున్నట్లు కలెక్టర్లు మంత్రికి తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవోలు, జిల్లా వ్యవసాయ అధికారులు, ఆర్డీవోలు, సంబంధిత మండలాల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజావాణి దరఖాస్తులను

# త్వరగా పరిష్కరించాలి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, మహా :** ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో త్వరగా పరిష్కరించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ పి చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నస్పూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన సుందిళ్ల నరేందర్, సుందిళ్ల రాజమ్మ, సుందిళ్ల సులోచనలు తమ కుటుంబ పెద్ద పేరిట నస్పూర్ శివారులో గల భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించుకొని బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని, ఈ విషయమై తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాసిపేట మండలం పెద్దనపల్లి రైల్వే స్టేషన్ ప్రాంతానికి చెందిన సఫియా, అబ్దుల్ బి తాము ప్రభుత్వ జి.ఓ.59 ప్రకారం తమ భూమి క్రమబద్ధీకరణ కొరకు దరఖాస్తు చేసుకుని, ప్రభుత్వ రుసుము చెల్లించామని, పట్టా మంజూరు చేయాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు. బెల్లంపల్లి మండలం ఆకెనపల్లి, సుబ్బారావు పల్లి గ్రామానికి చెందిన హనుమాండ్లు తమ కుటుంబం గత 50 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూమిలో తాను 25 సంవత్సరాల క్రితం టేకు చెట్లు నాటి సంరక్షించానని, వాటిని తొలగించి వ్యవసాయ సాగు చేసుకునేందుకు అనుమతులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామ మాజీ సర్పంచ్ మంద అనిత తన దరఖాస్తులో తమ గ్రామంలోని ఎర్ర కుంట చెరువు పై ఆధారపడి రైతులు, మత్స్యకారులు జీవించేవారని, కొంతమంది రియల్ ఎస్టేట్ వారు అక్రమంగా చెరువుకి గండి కొట్టి భూముల ఆక్రమణకు పాల్పడడంతో ఎంతో నష్టం జరుగుతుందని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి చెరువు పునరుద్ధరించి రైతులను, మత్స్యకారులను ఆదుకోవాలని కోరారు. ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం డోంగర్ గావ్ గ్రామానికి చెందిన వైశాలి తన కుమారుడు ఇచ్చోడలోని గురుకుల బాలుర పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడని, తనని జిల్లాలోని కాసిపేట/ ఇతర గురుకులాలలో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టడానికి చెందిన దూట లక్ష్మణ్ తాను గతంలో కొనుగోలు చేసిన భూమికి భూ భారతి చట్టం ప్రకారం పట్టా మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### క్రైమ్ రివ్యూ మీటింగ్

## నిర్వహించిన వరంగల్ ఏఎస్పీ

**వరంగల్ మహా;** నెలవారీ తనిఖీల్లో భాగంగా సోమవారం ఇంతే జార్గంజ్ పోలీస్ స్టేషన్ లో వరంగల్ ఏఎస్పి శుభం ప్రకాష్ స్టేషన్లోని క్రైమ్ కేసుల వివరాలు, పోలీస్ స్టేషన్ రికార్డులు, క్రైమ్ సీడీ ఫైల్స్ క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం స్టేషన్ అధికారి ఎంఏ షుకూర్ తో పాటు సబ్ ఇన్స్పెక్టర్ల తో క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. అనంతరం ఏఎస్పి మాట్లాడుతూ వర్షాల నేపథ్యంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్టేషన్ పోలీసులకు పలు సూచనలు చేశారు.

# అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టాలి

**కమిషనర్ తో కలిసి ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష**



**వరంగల్ మహా ;** నగరంలో చేపట్టిన ఆయా అభివృద్ధి పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయ కౌన్సిల్ హాల్లో కమిషనర్ చాహత్ బాజ్పాయ్ తో కలిసి ఇంజనీరింగ్ అధికారులతో డివిజన్ల వారీగా పలు పథకాల కింద కొనసాగుతున్న, చేపట్టబోయే, టెండర్ ప్రక్రియలో ఉన్న, కొత్త అభివృద్ధి పనులకు ప్రతిపాదనల సమర్పించవలసి ఉన్న అభివృద్ధి అభివృద్ధి పనులపై డివిజన్ల వారిగా ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించి త్వరితంగా చేపట్టుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పలు పథకాల కింద నిర్వహిస్తున్న అభివృద్ధి పనులను త్వరితంగా పూర్తి చేయడంతో పాటు ఇంకను ప్రారంభించని పనులను వెంటనే ప్రారంభించాలని, బల్దియాలోని 66 డివిజన్లో డివిజన్ కు 50 లక్షల రూపాయల చొప్పున స్టాంప్ డ్యూటీ పనులు 15 ఆర్థిక సంఘం ఎస్సీ ఉప ప్రణాళిక జనరల్ ఫండ్ క్రింద మంజూరైన పనులను తక్షణమే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా నిర్మించే డ్రైన్లు, స్ట్రాంగ్ వాటర్ డ్రైన్ల అభివృద్ధి పనుల ఎస్టిమేషన్ వెంటనే సమర్పించాలన్నారు. రీకాల్ టెండర్లకు పిలిచి పనులు వెంటనే ప్రారంభించాలని సూచించారు. ఈ సమీక్షలో ఇంచార్జ్ ఎస్ ఈ మహేందర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోష్ బాబు, డి ఈ లు రవి కిరణ్ సారంగం రోజా రాణి, ఏఈలు వర్క్ ఇన్స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

### వెల్ఫేర్ బోర్డు పెండింగ్ క్లెయిమ్స్‌ను

# వెంటనే పరిష్కరించాలి



**వరంగల్ మహా;** ఏఐసిటియు వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ పక్షాన హనుమకొండ లేబర్ ఆఫీస్ ముందు ఎండి అక్బర్ ఖాన్ అధ్యక్షతన ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఏఐసీటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి అధ్యక్షులు సుంచు జగదీశ్వర్ ఉపాధ్యక్షులు మాలోత్ సాగర్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని కార్మికుల సమస్యల పై మాట్లాడుతూ నిజమైన భవన నిర్మాణ కార్మికులకు క్లెయిమ్స్ అమలు కావడం లేదన్నారు వెల్ఫేర్ బోర్డు పెండింగ్ క్లెయిమ్స్ ను వెంటనే పరిష్కరించాలని తక్షణమే లేబర్ కార్డు నమోదు కార్డు రెన్యూవల్ ప్రక్రియ నిరంతరం కొనసాగించాలని పెన్షన్ సౌకర్యం కల్పించాలని లేబర్ ఆఫీసు వెల్ఫేర్ బోర్డు అవినీతి అక్రమాలను అరికట్టాలని సందర్భంగా అధికారులను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం డిస్టిక్ కమిషనర్ ఆఫ్ లేబర్ వరంగల్ వినిత కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధూపాకి రాజు ఎండి రియాజ్ జలీల్ సద్దాం అజీర్ నోమార్ ఎస్ దాసు ప్రత్యూష గణిపాక ఓదెల్ గోవర్ధన్ రాజు టి రత్నం యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



### అసభ్యంగా ప్రవరించిన ఒకరి పై

## ఫోక్సో కేసు నమోదు

**మంచిర్యాల, మహా :** కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధి ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తి పైన కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజేందర్ తెలిపారు. కోటపల్లి లోని ఎరువుల పంపిణీ కేంద్రం వద్ద హమాలి పని చేస్తున్న కాల్వ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన పోగుల సురేష్ విద్యార్థి పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు ఆయన వివరించారు. ఈ విషయమై పాఠశాల ఉపాధ్యాయురాలు ఇచ్చిన పిర్యాదు మేరకు విచారణ జరిపి సురేష్ ను రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై వివరించారు

## గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి: ఎస్పీ అఖిల్ మహాజన్

**మండప నిర్వాహకులు , ఉత్సవ సమితి సభ్యులతో సమావేశం.. పలు సూచనలు సలహాలు**



**ఆదిలాబాద్ మహా:** వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. సోమవారం స్థానిక తనీషా గార్డెన్ లో గణేష్ ఉత్సవ సమితి, మండప నిర్వాహక సమితి సభ్యులతో ఆయన సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. పండగను నవరాత్రోత్సవాలను ప్రశాంత వాతావరణంలో ప్రజలందరూ కలిసిమెలిసి నిర్వహించుకోవాలని, జిల్లా పోలీసు యంత్రాంగం ఇందుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ఎస్పీ తెలిపారు.ఉత్సవాలలో పాటించవలసిన సూచనలతో కూడిన కరపత్రాలను ఆవిష్కరించారు. మండప నిర్వహణ కమిటీ సభ్యులు ఆన్లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకుని వివరాలను నమోదు చేయాలని సూచించారు. తద్వారా ఏర్పాటు చేయవలసిన బందోబస్తు కేటాయించవలసిన పోలీసు సిబ్బంది పై ఒక అంచనాకు రావచ్చన్నారు. తొమ్మిది రోజుల ఉత్సవాలు ,నిమజ్జనం సమయంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు పాటిస్తూ తగు ఏర్పాట్లను పూర్తి చేస్తున్నట్టు తెలిపారు. గ్రామాలలో సాధ్యమైనంతవరకు ఒకే గణపతి మండపం ఏర్పాటు చేసే విధంగా ప్రజలందరూ కలిసికట్టుగా ఉన్న భావాన్ని తెలియజేయాలని కోరారు. గతంలో ఏర్పాటు చేసిన మండపాలకు మాత్రమే అనుమతులు ఉన్నాయని, నూతనంగా ఏర్పాటు చేసే వారికి అనుమతులు లేవని తెలిపారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.పెద్ద శబ్ధాలతో డీజేలకు అనుమతి లేదన్నారు. రాత్రి 10గంటల తర్వాత మైక్ శబ్దాలతో ప్రజలకు ఇబ్బందులు కలిగించ వద్దన్నారు. మండపాల వద్ద ఎలాంటి శాశ్వత నిర్మాణాలు చేపట్టవద్దని రోడ్డుని పూర్తిగా ఆక్రమించి మండపాలు ఏర్పాటు చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ , ఆదిలాబాద్ డిఎస్పీ జీవన్ రెడ్డి, పట్టణ సిఐలు బి .సునీల్ కుమార్, కె. నాగరాజు, రూరల్ సీఐ ఫణిధర్, జైనథ్ సిఐ డి సాయినాథ్, ఇచ్చోడ సీఐ బండారి రాజు, ఎస్సైలు సిబ్బంది, హిందు ఉత్సవ సమితి జిల్లా అధ్యక్షుడు బొంపల్లి హనుమాన్లు, హిందూ ఉత్సవ సమితి సభ్యులు మండప నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# కాట్రపల్లి రోడ్లు అస్తవ్యస్తం

**పట్టించుకోని పాలకులు అధికారులు**

**ఎం సి పి ఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున**



**వరంగల్ మహా;** గ్రామాల అభివృద్ధిని గాలికి వదిలేసి నిర్లక్ష్యం వహిస్తున్న ఎమ్మెల్యే మురళి నాయక్ వెంటనే రాజీనామా చేయాలని ఓ ప్రకటనలో ఎం.సి.పి.ఐ.(యు) రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గడ్డం నాగార్జున మాట్లాడుతూ కాట్రపల్లి ప్రజలు ఇతర అవసరాల కోసం మండల కేంద్రానికి వెళ్లాలంటే నానా అవస్థలు పడుతున్నారని రోడ్లు మొత్తం బురద మయం అయ్యాయని, ఎన్ని ప్రభుత్వాలు మారినా కాట్రపల్లి అభివృద్ధి మాత్రం జరగడం లేదన్నారు. కాట్రపల్లి గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న క్వారీ వల్ల అందులో నడిచే లారీలు కేసముద్రం ప్రధాన రహదారిపై తరచుగా నడవడం వల్ల రోడ్డు మొత్తం అస్తవ్యస్తంగా మారిందని, పలుమార్లు అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని పక్క గ్రామంలోనే ప్రభుత్వ సలహాదారుడు అయిన వేం నరేందర్ రెడ్డి దృష్టికి కూడా చాలాసార్లు తీసుకెళ్లడం జరిగిందని వారు కూడా నిమ్మకు నీరెత్తినట్లు గా వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ వర్గ పోరుతో గ్రామాలలో అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. ఇప్పటికైన గ్రామాలను అభివృద్ధి చేసి కాట్రపల్లి కేసముద్రం రహదారి ని తక్షణమే వేయించాలని వారు ఎమ్మెల్యే ను కోరారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.



# బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న

**గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్**

**ఆమనగల్లు, మహా:** బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని, పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశాడని, ఆయన సేవలు చిరస్మరణీయమని, టీపీసీసీ సభ్యులు, రాష్ట్ర గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి అయిల్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు మాలే మల్లేశ్ గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 375వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న చిత్రపటాని శ్రీనివాస్ గౌడ్ తో పాటు, నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, పీడీత, బడుగు, బలహీన వర్గాల వీరత్వానికి, ధీరత్వానికి సర్వాయి పాపన్న ప్రతీకగా నిలిచాడని, మూడు వందల సంవత్సరాల క్రితమే పేద, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎంతో కృషి చేసిన గొప్ప మహానీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యానాయక్, గౌడ సంఘం పట్టణ అధ్యక్షుడు సుధాకర్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణ, నాయకులు యాదయ్యగౌడ్, శ్రీశైలంగౌడ్, రమేశ్ గౌడ్, గణేశ్ గౌడ్, సత్యంగౌడ్, లాయక్అలీ, శ్రీరాములు, కేశవులు, తిరుమలేశ్, శివ, రాజేందర్, ప్రవీన్, వెంకటేశ్, శ్రీనివాసులు, చిన్న, రాజశేఖర్, రమేశ్, శ్రీకాంత్, వసంతకృష్ణ, మహేందర్, మల్లేశ్ గౌడ్, రాజేందర్ గౌడ్, రమేశ్, శ్రీనివాస్, శేఖర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# అమనగల్లు మున్సిపల్ వార్డు అధికారులు పేరుకు మాత్రమే

**కార్యాలయానికే పరిమితమవుతున్న అధికారులు**

**వార్డుల్లో పరిస్థితి ఎక్కడవేసిన గొంగళి అక్కడే**


**ఆమనగల్లు, మహా :** ఆమనగల్లు మున్సిపాలిటి లోని పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరుస్తూ అభివృద్ధి పనులను సులభతరం చేసేందుకు, ప్రభుత్వ పథకాలు పకడ్బందీగా అమలుచేసేందుకు వీలుగా వార్డుస్థాయి అధికారులను నియమించారు. ప్రతీ వార్డుకు ఒకరిని కేటాయించారు.ఇంతవరకు బాగానే ఉన్నా..క్షేత్రస్థాయిలో ఈ అధికారులు కనిపించడం లేదన్న విమర్శలు ఎక్కువవుతున్నాయి. చాలావరకు కార్యాలయానికే పరిమితమవుతున్నారని, ఫలితంగా వార్డుల్లో పరిస్థితి ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందంటూ స్థానికుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. వార్డు పరిధిలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పనులు అస్తవ్యస్తంగా సాగుతున్నాయి. ప్రధానంగా పారిశుద్ధ్య నిర్వహణ అంతంతమాత్రంగానే ఉంటోందన్న వాదనలున్నాయి. కోతులు, వానరాల, కుక్కల బెడద, కాలనీ సమస్యలు పెరుగుతుండటంతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు. ఈ విషయంలో పుర అధికారులు,పాలకులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపై వారిలో ఆగ్రహం వ్యక్తమవుతోంది. సమస్య తీవ్రతను వార్డు అధికారులే ఉన్నతాధికారులకు నివేదించి చొరవ చూపాల్సి ఉంది. అసెస్మెంట్లు ఇష్టారీతిన సాగుతున్నాయి. డబ్బులిస్తే తప్ప కొందరు పొరుగుసేవల సిబ్బంది పనులు చేయడం లేదన్న ఆరోపణలున్నాయి. వీటన్నింటికీ అడ్డుకట్టపడాలన్నా, మున్సిపల్కు ఆదాయం సక్రమంగా సమకూరాలన్నా వార్డు అధికారుల పనితీరే అత్యంత కీలకం. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి లబ్ధిదారుల ఎంపిక సర్వేలోనూ వార్డు అధికారులు చాలామంది అంటీముట్టనట్లుగా ఉన్నారన్న విమర్శలు. అదే సమయంలో క్షేత్రస్థాయిలో పనిచేసిన కొందరు సిబ్బంది చేతివాటం ప్రదర్శించారన్న ప్రచారమూ జరిగింది. ఇలాంటి సందర్భాల్లో వారు కేవలంకార్యాలయానికిపరిమితమవుతూ, తమకు కేటాయించిన విధులపై అంతగా దృష్టిసారించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. పట్టణవాసులను అసంతృప్తికి గురిచేస్తోంది.

**రోడ్లన్నీ బురదమయం..**
**అవస్థల్లో కాలనీ వాసులు**

గత వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు రోడ్డన్నీ బురదమయమయ్యాయి.పాదచారులు నడిచేందుకు అవస్థలు పడుతున్నారు. స్థానిక అమనగల్లు మున్సిపాలిటీలోని పలు



కాలాన్నిల్లో రోడ్లన్నీ మట్టివే.కురుస్తున్న వర్షాలకు కాలనీలో ఉన్న రోడ్లు అన్ని అస్తవ్యస్తంగా మారినాయి. అ కాలనీ ప్రజలు బయటికి రావాలన్న బురద లోనే నడవాల్సిన పరిస్థితి నెలకొంది. వర్షం దెబ్బకు చిందరవందరగా రోడ్లులన్నీ అధ్వానంగా తయా రయ్యాయి. నడిచేందుకు వీలు లేకుండాబురదమయంగాఉన్నాయి. రోడ్లు అన్ని బురదమయంగా కావడంతో కాలనీలో తిరిగే ద్విచక్ర వాహనాలు కూడ ఎక్కడ క్రింద పడిపోతామో అని జంకుతున్నారు. పాదచారులు కూడ బురదలో అడుగు వేసి అడుగు వేయాలన్నా ఇబ్బందులు పడుతున్నారు. కాలనీ లో ఉన్న ప్రజలు వర్షాలు కురుస్తుండడంతో బిక్కు బిక్కు మంటున్నారు. వర్షానికి ప్రతి వీధి బురదతో నిండుకుని పోయింది. సిమెంటు రోడ్లుతో పాటు డ్రైనేజీ కాలువలు నిర్మాణం చేపట్టి రోడ్లు బురదమ యం లేకుండా చేయాలని పలువురు కోరుతున్నారు. పాఠశాలకు వెళ్లే రహదారి కూడ బురదమయంగా మారి పోయింది. రాత్రి సమయంలో ప్రధాన రహదారి పైకి రావాలంటే చాల ఇబ్బంది కరంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. రోడ్లపై నీరు నిలిచి పోవడంతో దోమలు కూడ విపరీతంగా పెరిగి పోయినట్లు ప్రజలు చెబుతున్నారు. కాలనీలో సిమెంటు రోడ్లు వేస్తే కొద్ది మేరకు అయిన ప్రజలకు ఉపసమనం కలుగుతుందని అంటున్నారు. అధికారులు కాలనీ వైపు కూడ కన్నెత్తి చూడాలని కోరుతున్నారు.





# లయన్స్ క్లబ్ కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

**డాక్టర్ మైమునా బేగం**

**ఆమనగల్లు, మహా:** జిల్లా ఆంధత్వ నివారణ సంస్థ, రాంరెడ్డి లయన్స్ ఐ హాస్పిటల్, లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ఆసుపత్రి వైద్యులు డా"మైమునా బేగం ప్రారంభించారు.నియోజకవర్గ స్థాయిలో లయన్స్ క్లబ్ వారు నిర్వహించె ఆరోగ్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు కళ్ళను దానం చేసి మరో వ్యక్తికి చూపు ప్రసాదించే సౌభాగ్యం కలిగించాలన్నారు. కంటిచూపు, నేత్రదానంపై అవగాహన కల్పిస్తామన్నారు. శిబిరంలో కంటి వైద్యులు ఎం చంద్రశేఖర్ 56 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 16 మందిని ఐఓఎల్ ఆపరేషన్ నిమిత్తం రామ్ రెడ్డి లయన్ ఐ హాస్పిటల్ తరలించినట్లు క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ బి యాదయ్య, క్లబ్ ఉపాధ్యక్షులు ఎంగలి బాలకృష్ణ, క్యాబినెట్ సభ్యులు ఎం చంద్రశేఖర్, క్లబ్ పిఆర్వో పాషా, క్లబ్ సభ్యులు ఉప్పల రాములు,హెల్త్ సూపర్వైజర్ తిరుపతిరెడ్డి,ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# క్రైమ్స్ డీసీపీగా బాధ్యతలు చేపట్టిన గుణశేఖర్

**హన్మకొండ మహా;** సైబరాబాద్ కమిషనరేట్ పరిధి లోని మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ పనిచేస్తున్న గుణశేఖర్ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు బదిలీ పై సోమవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్స్ నూతన డీసీపీగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన డీసీపీని అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పాగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు.

# మహాత్ముని విగ్రహం ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- **గాంధీ విగ్రహాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి**
- **ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, నేతలు**



**ఆమనగల్లు, మహా:** జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేయడం హేయమైన చర్యఅని వెంటనే మహాత్మా గాంధీ విగ్రహం అక్కడే ఏర్పాటు చేయాలని ఆర్యవైశ్య మహాసభ నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాజరైన బచ్చు రామకృష్ణ, వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ జూలూరు రమేష్ బాబులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదట పట్టణంలోని వాసవి మాత దేవాలయంలో సమావేశమై. అక్కడినుండి బైక్ ర్యాలీ ఆర్డీవో కార్యాలయం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ బానిసత్వంలో మగ్గుతున్న దేశ పౌరులకు స్వేచ్ఛ వాయువులు అందించేందుకు స్వతంత్ర పోరాటం జరిపి దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ అన్నారు. అందరి కోసం పనిచేసిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేయడం దారుణం అన్నారు. విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి అన్నారు. రమేష్ బాబు మాట్లాడుతూ మహాత్మా గాంధీ విగ్రహ ధ్వంసం బాధాకరమన్నారు. ప్రభుత్వం అక్టోబర్ రెండవ తేదీ వరకు విగ్రహాన్ని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్డీవో జనార్దన్ రెడ్డికి ఆర్యవైశ్య మహాసభ నాయకులు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ప్రధానంగా దోషులను కఠినంగా శిక్షించాలని, విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. పట్టణ సంఘం అధ్యక్షుడు వాసా శేఖర్, మండల శాఖ అధ్యక్షుడు గంధం ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మహాసభ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ గంప శీను, అదనపు కార్యదర్శిచిగుళ్ల పల్లి శ్రీధర్, ప్రచార కార్యదర్శి రాజయ్య, వెల్దండ శాఖ అధ్యక్షుడు ఉప్పు ఆంజనేయులు, వంగూరు శాఖ అధ్యక్షుడు మేడిశెట్టి సురేష్, చారకొండ కార్యదర్శి పరమేష్, డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు బీచనీ బాలకృష్ణన,వాసవి క్లబ్ అధ్యక్షుడు బాదం రాఘవేందర్, వాసవి సేవా ట్రస్ట్ అధ్యక్షుడు దాచేపల్లి మనోహర్, ఆర్యవైశ్య మహాసభ పట్టణ కార్యదర్శి సంబు ముత్యాలు, కోశాధికారి జూలూరు విరేష్, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండూరు కృష్ణయ్య నాయకులు గందె రవి, పాపిశెట్టి వెంకటేశ్వర్లు, కంది ప్రవీణ్, మా చిట్టి అశోక్, నారాయణ రాజు, గుబ్బ కిషన్, కల్వ ఆంజనేయులు, సంబు తరుణ్, అప్పాయిపల్లి శ్రీనివాస్, ఆకుతోట రవికుమార్, గోవింద శ్రీనివాస్, సామల నరసింహ, జూలూరు ప్రకాష్ తో పాటు రైస్ మిల్లర్స్ అసోసియేషన్, కిరాణం అసోసియేషన్, డిగార్డిగేటర్స్ అసోసియేషన్ నాయకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**ఆందోళనకు మద్దతు**

మహాత్మా గాంధీ విగ్రహ ధ్వంసం పై ఆర్యవైశ్య పట్టణ, మండల, డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళనకు కాంగ్రెస్, బిజెపి నాయకులు మద్దతు ప్రకటించి ఆర్డీవో కార్యాలయం వద్దకు వచ్చి సంఘీభావం తెలిపారు. మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ మహాత్మా గాంధీ విగ్రహం అక్కడే ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, రేష్మా బేగం, బిజెపి పట్టణ అధ్యక్షుడు బాబీ దేవ్, జిల్లా నాయకులు రవి గౌడ్, శేఖర్ రెడ్డి, కృష్ణ గౌడ్ తదితరులు మద్దతు ప్రకటించడంతోపాటు విగ్రహం ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# వినాయక చవితి పండుగ. శాంతియుతంగా జరుపుకోవాలి

**ఊరేగింపులో జాగ్రత్తలు పాటించాలి: సీఐ, హరికృష్ణ రెడ్డి**



**రాజేంద్రనగర్ మహా ;** నార్సింగీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో వినాయక చవితి సందర్భంగా మండపాల సభ్యులతో, నార్సింగీ పోలీస్ స్టేషన్ సీఐ హరికృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో, పీస్ ఫుల్ సమావేశం సోమవారం నిర్వహించారు. సమావేశానికి నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని మండపాల సభ్యులను ఉద్దేశించి సీఐ హరికృష్ణరెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా శాంతియుత వాతావరణం లో పండుగ జరుపుకోవాలి. మండపాల దగ్గర జాగ్రత్తగా ఉండలన్నారు. ఊరేగింపు సందర్భాల్లో పోలీసులకు సహకరించాలన్నారు. మండపాల దగ్గర కచ్చితంగా వ్యక్తులు తప్పకుండా ఉండాలన్నారు. కార్యక్రమంలో పలు గ్రామాలకు సంబంధించిన మండపాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు, ప్రతిపాదనలు సిద్ధం చేయండి

**అధికారులను ఆదేశించిన, కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్ మహా;** మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధి, గగన్ పహాడ్ లోని, డ్రీమ్ వ్యాలీ పరిసర ప్రాంతాల్లో, నూతన భూగర్భ డ్రైనేజ్, నూతన సీసీ రోడ్డుల కొరకై, బిజెపి రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి జిహెచ్ఎంసి, హెచ్ఎం డబ్ల్యూ ఎస్, ఎస్బిఐ అధికారులతో కలిసి కాలనీలో సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ త్వరితగతిన అభివృద్ధి పనుల కోసం నూతన వాటర్ పైప్ లైన్లు, మంజూరు కోసం ఎస్టిమేషన్ ప్రతిపాదనలు సిద్ధం చేసి అందజేయాలని అధికారులను ఆదేశించారు. వీలైనంత త్వరగా పై అధికారులతో మాట్లాడి పనులు ప్రారంభించే దిశగా కృషి చేస్తానని బస్తి వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జోగి రవి, తలారి చిన్న, వల్లూరు శ్రీనివాస్, పుస్తకాల నందు, టీ. అజయ్ కుమార్, శ్రీనివాస్, పవన్, బబ్లూ, ఏన్ను శంకర్ రెడ్డి, హెచ్ఎండబ్ల్యూ ఎస్ ఎస్బి మేనేజర్ ప్రసాద్, జిహెచ్ఎంసి ఏఈ నరసింహ మూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు.



# బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు పాపన్న గౌడ్

**చుక్క అల్లాజీ గౌడ్**

**ఆమనగల్లు, మహా:** బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ అని తాలుక గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చుక్క అల్లాజి గౌడ్ అన్నారు. సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా పాపన్న గౌడ్ విగ్రహానికి గౌడ సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొగలాయిల అరాచకాలను ఎదిరించి, తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు పాపన్న గౌడ్ అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షులు గంగ రవి గౌడ్,ఆమనగల్లు మండల అధ్యక్షుడు చుక్క నిరంజన్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు గజ్జ వెంకటయ్య గౌడ్, గౌడ సంఘం నాయకులు బాలకృష్ణ, దూసకంటి యాదయ్య, అల్లాజి గౌడ్,నిరంజన్ గౌడ్, రాఘవేందర్ గౌడ్, సతీష్ గౌడ్,నరసింహ గౌడ్,యువ నాయకులు పాల్గొన్నారు

# నిబంధనలు పాటిస్తూ భక్తి శ్రద్ధలతో గణేష్ నవ రాత్రులు జరుపుకుందాం

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



**హన్మకొండ మహా;** పోలీసులు సూచించిన నిబంధనలను పాటిస్తూ భక్తి శ్రద్ధలతో గణేష్ నవ రాత్రులను జరుపుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ నిర్వాహకులకు తెలిపారు. రాబోవు వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ట్రై సిటీ పరిధిలో ఏర్పాటు చేసే గణేష్ మండపాలను ఏర్పాటు చేయడంలో నిర్వాహకులు సన్నద్ధం అవుతుండడంతో ముందుగా గణేష్ నవ రాత్రి నిర్వహకులు పాటించాల్సిన నిబంధనలపై పోలీస్ పోలీస్ కమిషనర్ పలు సూచనలు చేస్తూ గణేష్ మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పసరిగా ముందుగా పోలీసుల అనుమతి పొందాల్సి ఉంటుందని. గణేష్ మండపాల నిర్వహకులు పోలీసుల ఇందుకోసం ముందుగా నిర్వహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం,నిమజ్జనం తేదీ, ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్ సైట్ https://policeportal.tspolice.gov.in ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదు చేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్లైన్ ద్వారా అనుమతులు జారీచేస్తారని తెలిపారు. గణేష్మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో లేదా స్థల యజమానితో అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి.గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలి. షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగించాలని గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు,మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలని సూచించారు. వృద్ధులు, చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా తక్కువ శబ్దకాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలి.సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలని మండపాల్లో ఎట్టిపరిస్థితులోను డిజేలను ఏర్పాటు చేయరాదని తెలిపారు. గణేష్ ప్రతిమలు ఏర్పాటు చేసే ప్రదేశంలో షెడ్ నిర్మాణంలో మంచి నాణ్యత గల షెడ్ ఏర్పాటు చేసుకోవాలి. గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలి. గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శనను దృష్టిలో వుంచుకోని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలి.గణేష్ మండపాల వద్ద ఎప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు,ఇసుక ఏర్పాటు చేసుకోవాలి. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం,పేకాట అడటం,లక్కీ డ్రాలు నిర్వహించడం,అసభ్యకరమైన నృత్యాలు ఏర్పాటు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం,పాటలు పాడటంపై పూర్తిగా నిషేధం. విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి,పోలీసు అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు.మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు,ప్లాస్టిక్ సంచులు,వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లుయితే తక్షణమే డయల్ 100గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి. పోలీస్ కమిషనర్ నిర్వాహకులకు సూచించారు.

# మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి సేవలు మరువలేనివి... జైపాల్ యాదవ్



**ఆమనగల్లు, మహా :** కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే దివంగత ఎడ్మ కిష్టారెడ్డి వర్ధంతిని ఆమనగల్లు మండల కేంద్రాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు.బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ హాజరై కిష్టారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కల్వకుర్తి రాజకీయ చరిత్రలో ప్రత్యేకతను చాటుకుంటూ బడుగు, బలహీన వర్గాలకు ఆప్తునిగా కొనసాగుతూ కరెంట్ కిష్టన్నగా ప్రజల నుంచి పిలిపించుకున్న మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి సేవలు ఎప్పటికీ మరువలేనివన్నారు.మానవ విలువలు కలిగిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ ప్రాంత ప్రజల కోసం, రైతుల కోసం ఎంతగానో శ్రమించారని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమాల్లో బిఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షులు పత్య నాయక్,మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్,నాయకులు భాస్కర్, వెంకటేష్, శివకుమార్, ఎస్సి సెల్ ప్రసిడెంట్ లందం యాదయ్య, రమేష్ నాయక్,రమేష్,ఖుద్దుస్, మణిపాల్,మల్లేష్, రవుఫ్, వద్దె జంగయ్య తదితరులు పాల్గొన్నారు...

ABN తెలుగు
మహా పత్రిక 07
మంగళవారం, హైదరాబాద్ | 19-08-2025 | వ్యాపార వార్తలు | BUSINESS NEWS | WWW.MAHAADAILY.COM

# అంబానీపై అప్పు రూ.3.47 లక్షల కోట్లు!

రిలయన్స్ ఇండస్ట్రీస్ అప్పులు భారీగా పెరిగిపోయాయి. మంచి లాభాల్లో నడుస్తున్న, దేశంలోనే అత్యంత సంపన్నుడైన ముఖేష్ అంబానీకి చెందిన కంపెనీకి అప్పులేంటి అనుకుంటున్నారా? కంపెనీ ఎంత లాభాలను ఆర్జిస్తున్నప్పటికీ వ్యాపారాలను విస్తరించడానికి అప్పులు అవసరమవుతాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ వివిధ రంగాల్లో దూకుడుగా పెట్టుబడులను కొనసాగిస్తోంది. అందుకే అప్పులు పెరిగాయి. ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) 2024 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక నివేదికను తాజాగా విడుదల చేసింది. దీని ప్రకారం.. కంపెనీ మొత్తం అప్పు రూ.3.47 లక్షల కోట్లు కాగా, నికర రుణం రూ.1.17 లక్షల కోట్లు. గతేడాది అంటే 2024 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ మొత్తం అప్పు రూ.3.24 లక్షల కోట్లు. బలమైన ఆర్థిక స్థితిని కొనసాగిస్తూనే వ్యాపారాలను పెంచుకునేందుకు భారీ పెట్టుబడులు పెట్టినట్లు కంపెనీ తన వార్షిక నివేదికలో పేర్కొంది. 2025 ఆర్థిక సంవత్సరంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ రూ.1,31,107 కోట్ల మూలధన వ్యయాన్ని చేసింది. అంతక్రితం ఆర్థిక సంవత్సరం 202324లో ఈ మొత్తం రూ.1,31,769 కోట్లుగా ఉంది. వార్షిక నివేదిక ప్రకారం, 2025 ఆర్థిక సంవత్సరం పెట్టుబడులలో ఎక్కువ భాగం క్రూడాయిల్ నుంచి కెమికల్స్ తయారు చేసే కొత్త ఓ2సీ ప్రాజెక్టులు, రిటైల్ స్టోర్ల ఏర్పాటు, డిజిటల్ సర్వీసుల పెంపు, నూతన ఇంధన వెంచర్లను అభివృద్ధి వైపు మళ్లించింది రిలయన్స్ ఇండస్ట్రీస్. ఇక ఆదాయం విషయానికి వస్తే రిలయన్స్ ఇండస్ట్రీస్ 2025 ఆర్థిక సంవత్సరంలో రూ.5,57,163 కోట్ల ఆదాయం ఆర్జించింది. అంతక్రితం ఏడాది రూ.5,74,956 కోట్లతో పోలిస్తే ఇది 3.1 శాతం తక్కువ. కంపెనీ ఎబిటా గత ఏడాది రూ.86,393 కోట్ల నుంచి 14.2 శాతం క్షీణించి రూ.74,163 కోట్లకు పరిమితమైంది.




# టెక్ దిగ్గజం కొత్త రూల్..
## జనవరి నుంచే అమలు!

ప్రముఖ టెక్ కంపెనీలలో ఒకటైన.. మైక్రోసాఫ్ట్ తన హైబ్రిడ్ పని నియమాలను మరింత కఠినతరం చేయడానికి సన్నాహాలు చేస్తోంది. ఉద్యోగులు ఎక్కువ సమయం ఆఫీసులో ఉండాలని.. వారానికి మూడు రోజులు తప్పనిసరిగా ఆఫీసుకు రావాలని చెబుతోంది. ఈ రూల్ జనవరి నుంచి అమలులోకి వచ్చే అవకాశం ఉంది. వచ్చే ఏడాది ప్రారంభం నుంచి ఉద్యోగులు ఆఫీసుకు రప్పించడానికి.. మైక్రోసాఫ్ట్ అన్ని ఏర్పాట్లను చేస్తోంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటనను కంపెనీ సెప్టెంబర్‌లో విడుదల చేసే అవకాశం ఉంది. 2020 చివర నుంచి సౌకర్యవంతమైన పని జీవితాన్ని అందించిన మైక్రోసాఫ్ట్.. ఇప్పుడు కొంత కఠినంగా వ్యవహరిస్తోంది. వర్క్ ఫ్రమ్ హోమ్ పాలసీ అమలు చేసిన తరువాత చాలామంది ఇంటి నుంచి పనిచేయడానికే అలవాటు పడిపోయారు. అయితే ఈ విధానానికి స్వస్తి చెప్పడానికి కంపెనీ తగిన ఏర్పాట్లను చేస్తోంది. ఇందులో భాగంగానే వారానికి మూడు రోజులు ఆఫీసుకు రావాలనే కొత్త విధానం అమలు చేయడానికి సంకల్పించింది. చాలామంది ఉద్యోగులు వర్క్ ఫ్రమ్ హోమ్ విధానానికి అలవాటు పడిపోవడం చేత.. మళ్ళీ ఆఫీసులకు రావాలంటే కొంత కష్టంగానే భావిస్తారు.



# టయోటా స్పెషల్ ఎడిషన్
## 25.4 కిమీ/లీ మైలేజ్

ప్రముఖ వాహన తయారీ సంస్థ టయోటా.. దేశీయ మార్కెట్లో కొత్త 'క్యామ్రీ స్ప్రింట్ ఎడిషన్'ను రూ. 48.50 లక్షల (ఎక్స్‌షోరూమ్) ధరతో లాంచ్ చేసింది. కంపెనీ లాంచ్ చేసిన ఈ స్పెషల్ ఎడిషన్ స్పెషల్ యాక్సెసరీ కిట్‌తో లభిస్తుంది. కాబట్టి ఇది స్టాండర్డ్ మోడల్ కంటే కూడా చాలా కొత్తగా కనిపిస్తుంది. టయోటా క్యామ్రీ స్ప్రింట్ ఎడిషన్.. ఎమోషనల్ రెడ్, ప్లాటినం వైట్ పెర్ల్, సిమెంట్ గ్రే, ప్రెషియస్ మెటల్ & డార్క్ బ్లూ మెటాలిక్ అనే కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. అయితే బానెట్, రూఫ్ వంటివి మ్యాట్ బ్లాక్ కలర్ పొందుతాయి. ఈ కారులోని 18 ఇంచెస్ అల్లాయ్ వీల్స్ బ్లాక్అవుట్ ఫినిషింగ్‌ను పొందుతాయి. క్యామ్రీ స్ప్రింట్ ఎడిషన్.. లోపలి భాగంలో యాంబియంట్ లైటింగ్, పుడిల్ లాంప్స్ వంటివి పొందుతుంది. 12 ఇంచెస్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టం, డిజిటల్ డ్రైవర్ డిస్ప్లే, పవర్డ్ అండ్ వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు, వైర్‌లెస్ ఛార్జర్, 3 జోన్ క్లైమేట్ కంట్రోల్, హెడ్స్ అప్ డిస్ప్లే వంటి వాటితో పాటు 9 స్పీకర్ జేబీఎల్ సౌండ్ సిస్టమ్ వంటివన్నీ కూడా ఈ స్పెషల్ ఎడిషన్లో ఉన్నాయి. టయోటా లాంచ్ చేసిన క్యామ్రీ స్ప్రింట్ ఎడిషన్ డిజైన్ పరంగా అప్డేట్ పొందినప్పటికీ.. యాంత్రికంగా ఎలాంటి మార్పులు పొందలేదు. కాబట్టి ఇందులో సాధారణ క్యామ్రీలోని 2.5 లీటర్ నాలుగు సిలిండర్స్ పెట్రోల్ ఇంజిన్ ఉంటుంది. ఇది 187 హార్స్ పవర్, 221 న్యూటన్ మీటర్ టార్క్, ప్రొడ్యూస్ చేస్తుంది. ఇది 7.2 సెకన్లలోనే 0 నుంచి 100 కిమీ వరకు వేగవంతం అవుతుంది. ఇది లీటరుకు 25.4 కిమీ మైలేజ్ అందిస్తుంది. దీంతో ఈ కారు భారతదేశంలో అమ్మకానికి ఉన్న అత్యధిక మైలేజ్ కార్ల జాబితాలో ఒకటిగా మారింది.



# హైదరాబాద్‌లో మోంట్రా
## ఎలక్ట్రిక్ డీలర్‌షిప్

మురుగప్ప గ్రూప్.. క్లీన్ మొబిలిటీ విభాగం అయిన మోంట్రా ఎలక్ట్రిక్, శ్రీరామ్ హర్షతో కలిసి హైదరాబాద్‌లో తన మొట్టమొదటి ఎలక్ట్రిక్ స్మాల్ కమర్షియల్ వెహికల్ (eSCV) డీలర్‌షిప్‌ను ప్రారంభించింది. మార్కెట్లో పెరుగుతున్న డిమాండ్‌ను పరిష్కరించడానికి మాత్రమే కాకుండా.. కంపెనీ తన ఉనికిని విస్తరించడంలో భాగంగా డీలర్‌షిప్ ప్రారంభించింది. మోంట్రా ఎలక్ట్రిక్ డీలర్‌షిప్‌లో EViator కమర్షియల్ వెహికల్స్ ప్రదర్శిస్తారు. ఇవి తక్కువ పేలోడ్ కెపాసిటీ కలిగి.. చిన్న వ్యాపారాలకు అనుకూలంగా ఉంటాయి. వీటి మెయింటెనెన్స్ కూడా చాలా సులభంగా ఉంటుంది. హైదరాబాద్‌లో పెరుగుతున్న లాజిస్టిక్స్ కంపెనీలు, ఫ్లీట్ యజమానులు, వ్యవస్థాపకుల నెట్‌వర్క్ వంటి వాటికి సేవలు అందించడానికి కంపెనీ డీలర్‌షిప్ ప్రారంభించింది. EViator వెహికల్ 80 కిలోవాట్ మోటారు ద్వారా 300 న్యూటన్ మీటర్ టార్క్ ప్రొడ్యూస్ చేస్తుంది. ఇది 245 కిమీ రేంజ్ అందిస్తుందని ధ్రువీకరించబడినప్పటికీ.. రియల్ వరల్డ్ రేంజ్ 170 కిమీ కంటే ఎక్కువగా ఉంటుందని తెలుస్తోంది. కంపెనీ ఈ వెహికల్ కొనుగోలుపై ఏడు సంవత్సరాలు లేదా 2.5 లక్షల కిమీ వారంటీ అందిస్తోంది. హైదరాబాద్‌లో డీలర్‌షిప్ ప్రారంభ కార్యక్రమానికి.. ఐటీ క్లీన్ మొబిలిటీ చైర్మన్ అరుణ్ మురుగప్పన్, టీఐ క్లీన్ మొబిలిటీ (మోంట్రా ఎలక్ట్రిక్) మేనేజింగ్ డైరెక్టర్ జలజ్ గుప్తా, TIVOLT ఎలక్ట్రిక్ వెహికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ సాజు నాయర్ మొదలైనవారు పాల్గొన్నారు.




# మహిళల కోసం టాటా ఏఐఏ కొత్త పాలసీ


జీవిత బీమా సంస్థ టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్.. ప్రత్యేకంగా మహిళల కోసం శుభ్ శక్తి పేరిట టర్మ్ ఇన్సూరెన్స్ ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. ప్రెగ్నెన్సీ సమయంలో ప్రీమియం హాలిడే, పురుషుల పాలసీలతో పోలిస్తే ప్లాన్ వ్యవధి ఆసాంతం ప్రీమియంపై 15% సుమారు డిస్కౌంటు, సింగిల్ మదర్స్‌కి దీనికి అదనంగా 1% మేర జీవితకాల డిస్కౌంటులాంటి ఫీచర్లు ఈ పాలసీలో ఉంటాయి. అలాగే సర్వికల్ క్యాన్సర్, హెచ్‌పీవీ మొదలైన వాటికి టీకాలపరమైన మద్దతు, ఐవీఎఫ్ కౌన్సెలింగ్, స్పెషలిస్ట్ కన్సల్టేషన్లు, వార్షిక హెల్త్ చెకప్‌ల వంటి ప్రయోజనాలు ఉంటాయని సంస్థ చీఫ్ కాంప్లయెన్స్ ఆఫీసర్ గాయత్రి నాథన్ తెలిపారు.

**పాలసీ ముఖ్య లక్షణాలు**

ప్రీమియం హాలిడే: బిడ్డ పుట్టిన తర్వాత 12 నెలల పాటు ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు. ఇది పాలసీ వ్యవధిలో రెండుసార్లు వర్తిస్తుంది.

తక్కువ ప్రీమియం: పురుషుల పాలసీలతో పోలిస్తే మహిళలకు 15% తక్కువ ప్రీమియం ఉంటుంది. ఇది పాలసీ కాలం మొత్తం వర్తిస్తుంది.

ఒంటరి తల్లులకు ప్రత్యేక రాయితీ: జీవితకాల ప్రీమియంపై అదనంగా 1% తగ్గింపు.



ఆరోగ్య ప్రయోజనాలు: సర్వికల్ క్యాన్సర్, హెచ్‌పీవీ వంటి వ్యాధులకు టీకాల మద్దతు

ఐవీఎఫ్ కౌన్సెలింగ్, స్పెషలిస్ట్ కన్సల్టేషన్లు, వార్షిక హెల్త్ చెకప్‌లు


ప్రీమియం వెయివర్: జీవిత భాగస్వామి ప్రమాదవశాత్తూ మరణిస్తే, తదుపరి ప్రీమియాలు చెల్లించాల్సిన అవసరం లేదు.

అదనపు ప్రయోజనం: అదనపు ప్రీమియంతో పిల్లల విద్య కోసం నెలవారీ ఆదాయం పొందే అవకాశం (21 లేదా 25 ఏళ్ల వరకు)

## దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL

# అమెరికాలో కాల్పుల మోత.. ఉలిక్కిపడిన న్యూయార్క్

**వాషింగ్టన్:** అమెరికాలో మరోసారి కాల్పులు కలకలం సృష్టించాయి. స్థానిక కాలమానం ప్రకారం న్యూయార్క్ నగరంలో ఆదివారం ఉదయం 3.30గంటల సమయంలో జరిగిన కాల్పుల మోతతో న్యూయార్క్ నగరం ఒక్కసారిగా ఉలిక్కి పడింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు న్యూయార్క్ సిటీ బ్రూక్లిన్ ప్రాంతంలోని క్రౌన్ హైట్స్‌లో ఉన్న 'టేస్ట్ ఆఫ్ ది సిటీ లాంజ్' అనే రెస్టారెంట్‌లోకి చొరబడ్డ అగంతకుడు కాల్పులకు తెగబడ్డాయి. ఈ కాల్పుల్లో ముగ్గురు మరణించారు. ఎనిమిదిమంది గాయపడ్డారు. కాల్పులపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. గాయపడ్డ క్షతగాత్రుల్ని అత్యవసర చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. కాల్పుల ఘటనపై న్యూయార్క్ సిటీ పోలీస్ డిపార్ట్‌మెంట్ కమిషనర్ జెస్సికా టిష్ స్పందించారు. కాల్పులకు తెగబడ్డ నిందితుల్ని అరెస్ట్ చేయలేదని తెలిపారు. ఘటన స్థలంలో కనీసం 36 బుల్లెట్ కేసింగ్స్‌ను సేకరించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా, ఈ కాల్పులు న్యూయార్క్ నగరంలో జరిగిన తీవ్రమైన కాల్పుల ఘటనల్లో ఒకటిగా భావిస్తున్నారు.




# అందుకే భారత్‌పై సుంకాలు..
## చైనా, ఈయూ దేశాలకు మినహాయింపు

రష్యా నుంచి ఆయిల్ కొనుగోళ్లు జరుపుతుందని.. తద్వారా ఉక్రెయిన్ యుద్ధంలో పరోక్షంగా ఆర్థిక సాయం అందిస్తోందని ఆరోపిస్తూ ట్రంప్ ప్రభుత్వం భారత్‌పై ఏకంగా 50 శాతం సుంకాలు(25 శాతం పెనాల్టీతో కలిపి) విధించింది. ఈ నిర్ణయాన్ని భారత్ తీవ్రంగా తప్పుబడుతూ.. అదే పని చేస్తున్న చైనా, ఈయూల విషయంలో మినహాయింపు దేనికని అమెరికాను నిలదీసింది. దీనికి తోడు చైనా విషయంలో ట్రంప్ ఉదాసీనంగా వ్యవహరిస్తుండడంపైనా పలు అనుమానాలు వ్యక్తం చేసింది. అయితే.. అమెరికా చైనాను ఎందుకు మినహాయించింది? ఇండియాపై భారీ టారిఫ్‌లు ఎందుకు? అనే ప్రశ్నలకు అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రుబియో వివరణ ఇచ్చారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆయనకు ఈ ప్రశ్నలు ఎదురు కావడంతో ఆయన వివరణ ఇచ్చారు. ''భారత్, చైనాలు రష్యా నుంచి చమురు కొనుగోలు జరిపే దేశాలే. ఆ రెండు మాస్కోకు ప్రధాన భాగస్వాములే. అందులో ఎలాంటి సందేహాలు అక్కర్లేదు. కానీ, భారత్‌తో పోలిస్తే చైనా పరిస్థితులు అందుకు కాస్త భిన్నంగా ఉన్నాయి... భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేసి లాభపడుతోంది. అదే రష్యా నుండి చమురు కొనుగొలు చేసి.. దాన్ని శుద్ధి చేసి ప్రపంచ మార్కెట్‌కు చైనా విక్రయిస్తోంది. ఒకవేళ.. చైనా మీద మీద గనుక అదనపు సుంకాలు విధించాల్సి వస్తే ఆ ప్రభావంతో ప్రపంచ చమురు ధరలపై తీవ్ర ప్రభావం చూపించే అవకాశం ఉంది'' అని రుబియో వ్యాఖ్యానించారు. చైనాలో శుద్ధి అవుతున్న రష్యా చమురు గ్లోబల్ మార్కెట్‌లోకి వెళ్తోంది. ఒకవేళ చైనాపై అదనపు సుంకాలుగానీ, ఆంక్షలుగానీ విధించాల్సి వస్తే.. శుద్ధి చేసిన ఆ చమురు ప్రపంచ మార్కెట్‌కు అందదు. చమురు కొనుగోలు చేసే దేశాలు అధిక ధరలు చెల్లించాల్సి వస్తుంది. లేదంటే.. ప్రత్యామ్నాయ వనరులు వెతకాల్సి ఉంటుంది. అంతెందుకు.. చైనా నుంచి శుద్ధి చేయబడిన చమురును యూరప్ దేశాలే కొనుగోలు చేస్తున్నాయి. అదే సమయంలో.. యూరప్ దేశాలు స్వయంగానూ చమురు, సహజ వాయువును రష్యా నుంచి కూడా కొనుగోలు చేస్తున్నాయి. ఇంతకు ముందు.. చైనా, అమెరికాపై వంద శాతం సుంకాలు విధించాలనే సెనెట్ బిల్లు ప్రతిపాదనపై యూరోపియన్ దేశాలు పరోక్షంగా ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ ఆందోళన్నింటిని పరిగణనలోకి తీసుకునే ఆ పని చేయడం లేదు అని అన్నారాయన.

**మరి ఐరోపా దేశాలపై సుంకాలు?**

మరి రష్యా నుంచి చమురు, సహజ వాయువును కొనుగోలు చేస్తున్న యూరప్ దేశాలపై సుంకాలు విధిస్తారా? అనే ప్రశ్నకు రూబియో బదులిచ్చారు. యూరప్ నేరుగా ఆంక్షలు, సుంకాల విధింపు గురించి నా దగ్గర స్పష్టమైన సమాచారం లేదు. కానీ, పరోక్షంగా విధించే అవకాశాలు మాత్రం లేకపోలేదని అన్నారాయన. ఈ విషయంలో యూరోపియన్ దేశాలతో టిట్ ఫర్ టాట్ తరహా వాదనలు (titfortat) చేయడం నాకు ఇష్టం లేదు. కానీ, ఈ సమస్యను పరిష్కరించడంలో యూరోప్ నిర్మాణాత్మక పాత్ర పోషించగలదని మాత్రం నమ్ముతున్నా అని రుబియో అభిప్రాయపడ్డారు.





# వైఎస్ జగన్ మద్దతు కోరుతూ..
### కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఫోన్

**ఢిల్లీ:** బీజేపీ అగ్రనేత, కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వైఎస్సార్‌సీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి సోమవారం ఫోన్ చేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తమ కూటమి అభ్యర్థికి మద్దతు తెలపాలని జగన్‌ను కోరారాయన. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థిగా రాధాకృష్ణన్‌ను అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఎన్నికల్లో అభ్యర్థిని నిలబెట్టాలని ప్రతిపక్ష ఇండియా కూటమి భావిస్తోంది. ఇవాళో, రేపో అధికారికంగా అభ్యర్థి పేరును ప్రకటించాలనుకుంటోంది. ఈ క్రమంలో.. పోటీ లేకుండా చూడాలని ఎన్డీయే కూటమి తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఇప్పటికే.. రాజ్‌నాథ్ సింగ్ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు పలువురు విపక్ష నేతలకు ఫోన్ చేసి మాట్లాడారు. అయితే వాళ్ల నుంచి సానుకూల స్పందన లభించనట్లు సమాచారం. ఈ క్రమంలో వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌కు ఫోన్ చేసి రాజ్‌నాథ్ మద్దతు కోరారు. ఈ అంశంపై పార్టీ నేతలతో చర్చించి నిర్ణయం చెబుతామని వైఎస్ జగన్ బదులిచ్చినట్లు తెలుస్తోంది.

# చంద్రుడిపైకి తొలి వ్యోమగామి.. ఎప్పుడంటే?.. కేంద్ర మంత్రి క్లారిటీ



**న్యూఢిల్లీ:** 2040 నాటికి చంద్రుడిపైకి తొలి వ్యోమగామిని పంపడమే లక్ష్యంగా పెట్టుకున్నామని కేంద్ర మంత్రి జితేందర్ సింగ్ స్పష్టం చేశారు. ఇది దేశ అంతరిక్ష యాత్రకు అత్యత కీలకమైన అంశం కానుందని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి వెళ్లిన తొలి భారత వ్యోమగామి శుభాంశు శుక్లా స్పేస్ యాత్ర సక్సెస్ అంశంలో భాగంగా 'అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో భారతదేశపు తొలి వ్యోమగామి 2047 నాటికి వికసిత్ భారత్ కోసం అంతరిక్ష కార్యక్రమం యొక్క కీలక పాత్ర' అనే అంశంపై లోక్‌సభలో చర్చను ప్రారంభిస్తూ మాట్లాడిన ఆయన.. 2014లో ప్రధానిగా నరేంద్ర మోదీ పగ్గాలు చేపట్టిన తర్వాత అంతరిక్షం రంగానికి సంబంధించి సంస్కరణలు చేపట్టారన్నారు. 2020లో అంతరిక్ష రంగం అభివృద్ధికి ఇప్పటికే ఎనిమిది బిలియన్ డాలర్లకు చేరుకుందని, వచ్చే దశాబ్దంలో 45 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని ఆయన పేర్కొన్నారు. కాగా, చంద్రుడిపైకి వ్యోమగామిని పంపించేందుకు భారత్ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇప్పటికే చంద్రయాన్3 అద్భుత విజయం సాధించిన సంగతి తెలిసిందే. 2023, జూలై 14వ తేదీన చంద్రుడి దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ చేసిన తొలి దేశంగా భారత్ రికార్డు సృష్టించింది. చంద్రయాన్-3.. 25 కిలోల రోవర్‌ను తీసుకెళ్లగా, చంద్రయాన్-5 మిషన్ 250 కిలోల బరువున్న రోవర్‌ను తీసుకెళ్లనుంది. 2027 నాటికి చంద్రయాన్-4ను ప్రయోగించాలని ఇస్రో లక్ష్యంగా పెట్టుకుంది.

# ప్రధాని మోదీకి పుతిన్ ఫోన్

**మాస్కో:** అలాస్కా వేదికగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య ఉక్రెయిన్ యుద్ధం ముగించే విషయంపై చర్చలు జరిగిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో వ్లాదిమిర్ పుతిన్ తనకు ఫోన్ చేసినట్లు ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఆ ట్వీట్‌లో 'ఇటీవల అలాస్కాలో ట్రంప్‌తో జరిగిన సమావేశం గురించి ఫోన్‌లో మాట్లాడి, తన అభిప్రాయాలను పంచుకున్నారు. నా స్నేహితుడు పుతిన్‌కు ధన్యవాదాలు. ఉక్రెయిన్ వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవాలని భారత్ నిరంతరం కోరుకుంటుంది. ఈ విషయంలో జరుగుతున్న అన్నీ ప్రయత్నాలకు భారత్ మద్దతు పలుకుతుంది' అని పేర్కొన్నారు. ఫిబ్రవరి 2022 నుండి కొనసాగుతున్న ఉక్రెయిన్‌పై కొనసాగుతున్న రష్యా యుద్ధంపై ప్రపంచ దేశాల ఎదుట భారత్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. యుద్ధాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారని, ఈ విషయంలో భారత్ తన పూర్తి మద్దతును అందిస్తుందని ప్రధాని కార్యాలయంలో విడుదల చేసిన ఓ ప్రకటనలో స్పష్టం చేసింది.



మహా పత్రిక

WWW.MAHAADAILY.COM | సినిమా వార్తలు | MOVIE NEWS | మంగళవారం, హైదరాబాద్ | 19-08-2025

# మీర్జాపూర్ నటుడి క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్..

## ఓటీటీ అఫీషియల్ ప్రకటన



ఓటీటీలు వచ్చాక సరికొత్త సినిమాలు, సిరీస్‌లు సినీ ప్రియులను అలరిస్తూనే ఉన్నాయి. ఎప్పటికప్పుడు కొత్త కంటెంట్ అందిస్తూ ఆడియన్స్‌ను ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా క్రైమ్ జోనర్‌లో వచ్చే సిరీస్‌లకు ఓటీటీలో విపరీతమైన డిమాండ్ ఉంటోంది. ఇప్పటికే ఆ జోనర్‌లో వచ్చిన చిత్రాలు, సిరీస్‌లు చాలా వరకు సూపర్ హిట్‌గా నిలిచాయి.

తాజాగా మరో క్రైమ్ థ్రిల్లర్ మిమ్మల్ని అలరించేందుకు వస్తోంది. మీర్జాపూర్ నటుడు అలీ ఫజల్ లీడ్ రోల్లో క్రైమ్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ వెబ్ సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ విషయాన్ని అమెజాన్ ప్రైమ్ అఫీషియల్‌గా ప్రకటించింది. ఈ మేరకు ఓ పోస్టర్‌ను రిలీజ్ చేసింది.
రాఖ్ (Raakh) పేరుతో ఈ ఆసక్తికర వెబ్ సిరీస్‌ను ప్రోసిత్ రాయ్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్నారు. గతంలో పాతాళ్ లోక్ అనే వెబ్ సిరీస్‌ను రూపొందించారు. ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటోన్న ఈ క్రైమ్ థ్రిల్లర్ వచ్చే ఏడాది ప్రేక్షకులను అలరించనుంది. ఈ ఆసక్తికర వెబ్ సిరీస్‌లో సోనాలి బింద్రే, ఆమిర్ బషీర్ ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సిరీస్‌ను అనూష నందకుమార్, సందీప్ సాకేత్ నిర్మిస్తున్నారు.




# రజినీకాంత్ కూలీ..

## నాలుగు రోజుల్లో ఎన్ని కోట్లు వచ్చాయంటే?

సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన యాక్షన్ థ్రిల్లర్ 'కూలీ' బాక్సాఫీస్ వద్ద సందడి చేస్తోంది. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం మొదటి రోజే మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. రిలీజ్‌కు ముందే అడ్వాన్స్ బుకింగ్స్ కావడంతో తొలిరోజు ఏకంగా రూ.151 కోట్ల గ్రాస్ వసూళ్లు రాబట్టింది. దీంతో కోలీవుడ్ చరిత్రలోనే ఫస్ట్ డే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా కాసుల వర్షం కురిపిస్తోంది. కూలీ విడుదలైన నాలుగు రోజుల్లోనే దాదాపు రూ.410 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని ప్రముఖ ట్రేడ్ అనలిస్ట్ రమేశ్ బాలా పోస్ట్ చేశారు. దీనిపై మేకర్స్ నుంచి ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. తొలి మూడు రోజులతో పోలిస్తే నాలుగో రోజు కలెక్షన్స్ కాస్తా తగ్గినట్లు కనిపిస్తోంది.

మరోవైపు దేశవ్యాప్తంగా కూలీ మూవీ దూసుకెళ్తోంది. ఇండియాలో నాలుగు రోజుల్లోనే రూ.194.25 కోట్లు నికర వసూళ్లు సాధించింది. తొలి రోజు రూ.65 కోట్ల నెట్ కలెక్షన్స్ రాబట్టిన కూలీ.. రెండు వందల కోట్ల మార్క్ దిశగా ప్రయాణిస్తోంది. ఇదే జోరు కొనసాగితే త్వరలోనే రూ.200 కోట్ల నికర వసూళ్ల మార్క్ చేరుకోనుంది. ఈ చిత్రంలో నాగార్జున, శృతిహాసన్, అమీర్ ఖాన్, సత్యరాజ్, చార్లీ లాంటి స్టార్స్ కీలక పాత్రల్లో నటించారు.

### ఇండియాలో నెట్ కలెక్షన్స్..

1వ రోజు: రూ.65 కోట్లు
2వ రోజు: రూ.54.75 కోట్లు
3వ రోజు: రూ.39.5 కోట్లు
4వ రోజు: రూ.35 కోట్లు
మొత్తం: రూ.194.25 కోట్లు

# ప్రతి రోజు చెబుతా..

## ట్రోలర్స్‌కు ఇచ్చిపడేసిన జాన్వీకపూర్!

బాలీవుడ్ భామ జాన్వీ కపూర్ ప్రస్తుతం లవ్ అండ్ రొమాంటిక్ కామెడీ మూవీతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంలో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన కనిపించనుంది. ఈ సినిమాకు తుషార్ జలోటా దర్శకత్వం వహించారు. ఇప్పటికే విడుదలన ట్రైలర్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా ఆగస్టు 29న థియేటర్లలో సందడి చేయనుంది. ఇక సినిమా సంగతి పక్కన పెడితే జాన్వీ కపూర్ తాజాగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు హాజరైంది. ఈ సందర్భంగా ఉట్టికొట్టే సమయంలో భారత్ మాతా కీ జై అంటూ నినాదం చేసింది. దీంతో ఆమెపై సోషల్ మీడియాలో పెద్దఎత్తున ట్రోలింగ్ మొదలైంది. ఇదేమీ ఇండిపెండెన్స్ డే కాదంటూ జాన్వీని ట్రోల్ చేశారు.

తాజాగా తనపై వస్తున్న ట్రోల్స్‌కు జాన్వీ కపూర్ స్పందించింది. ఈ మేరకు తన ఇన్‌స్టాలో పోస్ట్ చేసింది. అక్కడ ఉన్నవారంతా నాకంటే ముందు భారత్ మాతాకీ జై అని అన్నారని తెలిపింది. ఆ తర్వాత నేను కూడా చెప్పానని.. వారి వీడియోను కట్ చేసి నా మాటలను మాత్రమే వైరల్ చేస్తున్నారని ట్రోలర్స్‌కు కౌంటరిచ్చింది.

నా దేశాన్ని పొగిడేందుకు ప్రత్యేకంగా రోజంటూ లేదని రాసుకొచ్చింది. శ్రీ కృష్ణా జన్మాష్టమి నాడు మాత్రమే కాదు.. ప్రతిరోజూ భారత్ మాతాకీ జై అని చెబుతా అని ఇన్‌స్టా స్టోరీలో పోస్ట్ పెట్టింది. అంతేకాకుండా ఈ ఈవెంట్‌లో మరాఠీలో మాట్లాడిన జాన్వీ కపూర్ అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ చిత్రంలో కేరళ అమ్మాయిగా జాన్వీ కనిపించనుంది. ఢిల్లీ అబ్బాయితో ప్రేమలో పడిన మలయాళీ అమ్మాయి కథగా పరమ్ సుందరిని తెరకెక్కించారు.. ఈ చిత్రంలో రాజీవ్ ఖండేల్వాల్, ఆకాష్ దహియా కూడా కీలక పాత్రలు పోషించారు.



# డబుల్ బొనాంజ



ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'ది రాజాసాబ్'. ఈ సినిమాలో నిధీ అగర్వాల్ ఓ హీరోయిన్‌గా నటిస్తున్నారు. మాళవికా మోహనన్, రిద్ధి కుమార్ ఇతర హీరోయిన్స్ పాత్రల్లో నటిస్తున్నారు. ఆదివారం (ఆగస్టు 17) నిధీ అగర్వాల్ బర్త్ డే సందర్భంగా 'ది రాజాసాబ్'లోని ఆమె కొత్త పోస్టర్‌ను రిలీజ్ చేశారు మేకర్స్. టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో త్వరలో విడుదల కానుంది.

### దసరాకి టైటిల్:

నిధీ అగర్వాల్ లీడ్ రోల్‌లో నటించనున్న కొత్త సినిమా టైటిల్ అనౌన్స్‌మెంట్ ఈ దసరా పండగకి రానుంది. ఎన్. నిఖిల్ కార్తీక్ దర్శకత్వంలో పుప్పల అప్పలరాజు ఈ సినిమాను నిర్మించనున్నారు. "ఇది హారర్ థ్రిల్లర్ మూవీ. ఈ చిత్రంలో నిధీ అగర్వాల్ ఎవరూ ఊహించని కొత్తపాత్రలో కనిపిస్తారు. ఈపాత్రలో ఆమె కనబరిచే నటన ఆమె కెరీర్‌లో మైల్‌స్టోన్‌లా నిలిచిపోతుంది" అని పుప్పల అప్పలరాజు పేర్కొన్నారు. ఇలా రెండు సినిమాల అప్‌డేట్స్‌తో ఫ్యాన్స్‌కు డబుల్ బొనాంజ ట్రీట్ ఇచ్చారు నిధీ అగర్వాల్.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com